www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
9-5- 2024

సంపుటి : 20 సంచిక : 238

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## రేషన్ కార్డులు..ఆ తరవాత ఇందిరమ్మ ఇళ్లు

- కొచెం ఓపిక పడితే అన్ని వస్తాయన్న శ్రీదర్ బాబు
- గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని పిలుపు



**పెద్దపలి, మే8 (నినాదం న్యూస్):** రేషన్ కార్డ్ ఇచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

2

## అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్

- మోసపూరిత హామీలతో గద్దెనెక్కారు
- 12 ఎంపి సీట్లు గెలిపిస్తే మళ్లీ కెసిఆర్ చక్రం తిప్పుతారు
- నాగర్ కర్నూల్ ప్రచారంలో కెటిఆర్



**నాగర్‌కర్నూల్ మే8 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపితే మన ప్రజలు మోసపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేతకాని ఎన్నో హామీలు ఇచ్చారని.. మహిళలకు రూ.2500, పెద్ద మనుషులకు రూ. 4 వేలు, తులం బంగారం, స్కూటీలు అంటే ప్రజలు నమ్మారని అన్నారు. కాంగ్రెస్ నేతలు సహా ఇక్కడి ఎమ్మెల్యే ఆరు గ్యారంటీల్లో తాము ఐదు గ్యారంటీలు అమలు చేశామని అంటున్నాడని.. రైతుభరోసా, రుణమాఫీ, రూ. 2500, స్కూటీలు, తులం బంగారం వచ్చినయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కల్వకుర్తి రోడ్ షో లో పాల్గొని కేటీఆర్ ➤ మిగతా 2వ పేజిలో..

## అవినీతిలో కాంగ్రెస్, భారాసది

# ఫెవికాల్ బంధం

- ఎన్నికల ప్రచారంలో వేగం పెంచిన మోడీ
- తెలంగాణలో సుడిగాలి పర్యటనలు
- వేములవాడ, హన్మకొండ సభల్లో ప్రచారం
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో కోతకు కాంగ్రెస్ కుట్ర
- మతపరంగా ముస్లింలకు కోటా ఇచ్చేలా వ్యూహం
- రాజ్యాంగపరంగా దక్కిన రిజర్వేషన్లపై కాంగ్రెస్ కన్ను
- ఆదానీ, అంబానీలపై నోరు మడతేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై ఘాటు విమర్శలు
- డబుల్ ఆర్ టాక్స్‌కు చరమగీతం పాడుదామని పిలుపు





**వేములవాడ/హన్మకొండ :** రాష్ట్రంలో మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో 400 సీట్ల టార్గెట్‌లో భాగంగా తెలంగాణలో అత్యధిక ఎంపి సీట్లు గెలవడమే లక్ష్యంగా బిజెపి ప్రచారం ఉధృతం చేసింది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణలో సుడిగాలి ప్రచారం చేపట్టారు. మంగళ వారమే హైదరాబాద్ చేరుకున్న ప్రధాని ➤ 3వ పేజిలో..

## ఉత్తరాది రైతులు మోడీ మెడలు వంచారు

- అలాగే మన రైతులు కూడా బిజెపికి బుద్ధి చెప్పాలి
- పసుపు బోర్డు పేరుతో అర్వింద్ అబద్దాలు ఆడారు
- పదేపదే అబద్దాలు చెప్పడంలో మోడీ దిట్ట
- ఆర్మూర్ కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి 3లో..



## రంజిత్... చేవెళ్లలో పరాజిత్?



- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ వ్యతిరేకత
- ఎంపీ అభ్యర్థని పరిచయం చేసినా గుర్తుపట్టని స్థితి
- ఆస్థుల పరిక్షణకోసమే పోటీ అంటూ విమర్శలు

*మే 13న జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి పరాభవం తప్పేటట్టు లేదు. ఏడు అసెంబ్లీ స్థానాలలో ఒక్కోచోట ఒక్కో రకమైన వ్యతిరేకతను ఆయన మూట కట్టుకున్నారు. అనేక ప్రాంతాలలో అతన్ని స్థానిక నాయకులు ఎంపీ అభ్యర్థని పరిచయం చేసినా ప్రజలు గుర్తించలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని వ్యతిరేకత సైతం ఇతనికి ప్రతికూలంగా మారింది. ఈ క్రమంలో అతనికి గల ప్రతికూల పరిస్థితులను ఎక్కడికక్కడ ప్రతిపక్షాలు ప్రణాళిక బద్ధంగా వినియోగించుకుంటున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఎమ్మెల్యే గాంధీ రంజిత్ రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా పరిచయం చేసినప్పటికీ ప్రజలు పట్టించుకోలేదు.*

**హైదరాబాద్ బ్యూరో, మే 8, (నినాదం న్యూస్):**

ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ప్రచారం చేస్తున్నప్పుడూ ఇదే పరిస్థితి నెలకొంది. రంజిత్ రెడ్డి ఇదే నియోజకవర్గం పరిధిలో నివాసం ఉంటున్నప్పటికీ ఇక్కడి ప్రజలే గుర్తుపట్టకపోవడం ప్రజలతో అతనికి ఉన్న సంబంధాలను సూసిస్తున్నాయి. అన్ని నియోజకవర్గాలలో రంజిత్ రెడ్డి ప్రజలకు అందుబాటులో లేడు అనే వాదన వినిపిస్తుంది. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా పలకరించిన పాపాన పోలేదని ప్రజలు బాహాటంగానే చెబుతుండటం గమనార్హం. చివరికి తన సొంత అసెంబ్లీ నియోజకవర్గంలోనూ చాలా గ్రామాలలో రంజిత్ రెడ్డి పేరు కూడా తెలియని ప్రజలు ఉన్నారంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ప్రభుత్వ వ్యతిరేకతను ప్రతిపక్షాలు ప్రజల దగ్గరకు తీసుకువెళ్లడంలో సఫలం అవుతున్నాయి. దీంతో రంజిత్ రెడ్డికి ఓటు వేసేందుకు ప్రజలు యోచిస్తున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో మొయినాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామంలోని ఆయన ఫామ్ హౌస్‌కు మాత్రం మంచి రోడ్డు వేసుకుని, గ్రామాల అభివృద్ధిని గాలికొదిలేసాడని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి ప్రజలు ఆకర్షితులవుతున్నారు. ఆలూరు సహా పలు ప్రాంతాలలో ఆయనకు వందల కొలది ఎకరాలు భూమి కలిగి ఉండడంతో కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారిగా మాత్రమే ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు. ➤ 2వ పేజిలో..

## రేవంత్ అబద్ధాలకోరు

- మహిళల మంగళహారలతో మారుమోగిన నర్సాపూర్ గడ్డ
- బిఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలే నేటి తెలంగాణ సస్యశ్యామలం
- మెతుకు సీమపై గులాబీ జెండా ఎగరడం ఖాయం : కేసీఆర్‌కు
- గెలిచిన నెల రోజులలో 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు
- ఆరు గారెంటీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- కలెక్టర్‌గా ఖ్యాతినిచ్చిన ఈ గడ్డ రాజకీయ జీవితం ఇచ్చేలా ఆశీర్వదించండి

: పి. వెంకట రామిరెడ్డి



2

**కొల్చారం మే 08(నినాదం న్యూస్):**100 కోట్ల నిదితో ట్రస్ట్ ఏర్పాటు చేసి నర్సాపూర్ నియోజకవర్గం లోని పేద విద్యార్థులకు చదువు అందించడంతోపాటు పెళ్లిళ్లకు ఉచితంగా ఫంక్షన్ హాల్‌లు అందజేస్తామన్నారు. ప్రజా జీవితంలో ఉండి కలెక్టర్‌గా 11 సంవత్సరాలు పనిచేసి ఇక్కడ నియోజకవర్గ ప్రజలకు అనుభవం కలిగిన వ్యక్తిని అని గుర్తు చేశారు. ఈ మెదక్ జిల్లా ప్రజలకు ఏ సమయంలో ఇలాంటి అవసరాలు తీర్చాలో అందరికంటే నాకు బాగా తెలుసు అన్నారు. ➤ 2వ పేజిలో..



## ప్రమాదవశాత్తు సిఎంగా రేవంత్ రెడ్డి

**అబద్దాల ప్రచారంతో విమర్శలు దారుణం - మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, మే8 (నినాదం న్యూస్):**సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తూ రేవంత్ రెడ్డి సీఎం ➤ 2వ పేజిలో..



## వ్యతిరేకులను నరికేయండి

- అప్పడు మీరే సింగిల్ ప్లేయర్
- వైఎస్ భారతికి షర్మిల కౌంటర్
- మోడీ తీరుపైనా ఘాటు విమర్శలు

**కడప :** ఓటమి భయంతో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి ఊరు దాటేందుకు సిద్ధమయ్యారని 2 లో..



## రెండుగా చీలిన టిడిపి

- ఓ వర్గం కాంగ్రెస్‌కు మద్దతు
- ఓవర్గం బిజెపికి మద్దతు
- తీవ్రస్థాయికి చేరిన విభేదాలు ?



**మణుగూరు మే 8(నినాదం న్యూస్):** పినపాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రెండుగా చీలిపో యింది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా కనిపించకుండా పోయింది. ఇప్పుడిప్పుడే చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో మొగ్గ దశలో ఉన్న టిడిపి పార్టీ పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలంలో రెండు వర్గాలుగా చీలిపోయి వర్గాల మధ్య విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే మణుగూరు మండలంలో టిడిపి పార్టీకి చెందిన రెండు ➤ మిగతా 2వ పేజిలో..

## బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే

- వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి
- పార్లమెంటులో ఒక్కసీటు కూడా రాదు
- మోడీ మరోమారు గెలిస్తే..ఇక నిరంకుశ పాలనే
- మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, మే8 (నినాదం న్యూస్) :**వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతిపైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందనిఅ న్నారు. హైదరాబాద్ ప్రెస్÷–క్లబ్లోఓ నిర్వహించాన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని ➤ మిగతా 2వ పేజిలో..

## నీలంకు నీరాజనం





- జోష్‌లో కాంగ్రెస్
- వినూత్న రీతిలో మత్స్యకారుల ర్యాలీ
- చెరుకు ఆధ్వర్యంలో రోడ్ షో
- హాజరైన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

**పటాన్ చెరు మే 8, (నినాదం న్యూస్):** మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం, రోడ్ షో మంగళవారం దుబ్బాక నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగింది. రాయ పోలు మండలం అంబేద్కర్ చౌరస్తా నుంచి పలు కాలనీలు, సెంటర్ల మీదుగా రోడ్ షో కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం, మత్స్యకారులు వినూత్నంగా చేపల వలతో ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచార రథంపై దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చేరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. రాయపోల్ కాంగ్రెస్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, గాల్ రెడ్డి, రాయాపోల్ మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్‌కి గిఫ్ట్ ఇవ్వాలి : శ్రీహరి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మనం ఏమైనా ఇవ్వాలనుకుంటే.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి గిఫ్ట్ ఇవ్వాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి విజ్ఞప్తి చేశారు. దుబ్బాక నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా రాయపోల్ కార్నర్ మీటింగ్ లో శ్రీహరి మాట్లాడారు. మన దేశం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ మండుటెండలో దేశమంతా 4500 కిలోమీటర్లు నడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉత్తర భారతదేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ వేవ్ ఉందని ఇంటెలిజెన్స్, సర్వే రిపోర్ట్ లు చెబుతున్నాయని, రాష్ట్రంలో కూడా ఎంపీ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే దుర్మార్గ పాలనను తుద ముట్టించామో? ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా ముగించేందుకు శ్రమించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఒకప్పుడు రాజకీయాలు వేరు, ఇప్పటి రాజకీయాలు భిన్నంగా ఉన్నాయని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు జరిగేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వెళున్నారని, ఈ క్రమంలోనే బిసి యువనేత నీలం మధు ముదిరాజ్ కు మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. 80శాతం మంది ఉన్నామని, అవకాశాలు ఇవ్వడం లేదని ప్రతిసారి వేదికలపై చెబుతుంటాం, కానీ బీసీ బిడ్డ నీలం మధు రూపంలో అవకాశం వచ్చిందని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. మధును గెలిపిస్తే 2



## బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే

తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు డిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదని అన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలువదన్నారు. జూన్ 4 తర్వాత తెలంగాణ భవన్ క్లోజ్ అవుతుందన్నారు. . కేసీఆర్ సచ్చిన పాములాంటోడన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో వచ్చేది లేదు.. సచ్చేది లేదని మంత్రి అన్నారు. ఈ ఎన్నికలు ఎంతో చాలా కీలకమన్నారు. రాముడి పేరు మీద బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. పదేండ్లు ప్రధానిగా ఉండి.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చిందని మోడీకి పట్టిందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లపై మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ్గ÷రైయ్యారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల ముచ్చట ఏమైందని ప్రశ్నించారు. జీఎస్టీ పేరుతో భారీ మోసం జరుగుతుందని చెప్పారు. అంబానీ, అదానీ చేతుల్లోనే దేశ సంపద ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 నుంచి 15 సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. మూడోసారి మోదీ ప్రధాని అయితే దేశంలో ఇక ఎన్నికలు ఉండవన్నారు. మన దేశంలోనూ రష్యా, చైనా తరహా పాలన వస్తుందని సంచలన ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చి వాళ్లే పాలకులుగా ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 కోట్ల మంది ముస్లింల రిజర్వేషన్లు తీసేస్తామని ఎలా అంటారని బీజేపీకి కౌంటర్ వేశారు. వాళ్లంతా రోడ్ల మీదకు వస్తే ఏం జరుగుతుందో తెలుసా అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ శకం ముగిసిపోయిందని.. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 17 స్థానాలకుగానూ 14 సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ లక్ష్యం 15 స్థానాల్లో విజయం సాధించడమని, అయితే 14 స్థానాల్లో గెలుస్తామన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. జూన్ 5 తరువాత దేశంలో చాలా మార్పులు వస్తాయన్నారు.

## ప్రమాదవశాత్తు సిఎంగా రేవంత్ రెడ్డి

అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గాడిద గుడ్డు పెట్టదు కానీ రేవంత్ రెడ్డి పెట్టించారని విమర్శించారు. ప్రతి పబ్లిక్ మీటింగ్‌లో గాడిద గుడ్డుతో వస్తుంటే.. రేవంత్ రెడ్డి పార్టీ గాడిద గుడ్డు పార్టీయా? ఆయన గుర్తు గాడిద గుడ్డా? అని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని సెటైర్ వేశారు. బీజేపీ రిజర్వేషన్లను తీసేస్తుందని జరుగుతున్న ప్రచారంపై కూడా కిషన్‌రెడ్డి స్పందించారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లను ఎవరూ తొలగించలేరని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను తొలగించబోమని ప్రధాని మోదీ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తుందని ధ్వజమెత్తారు. బీజేపీని.. కురే కురే బీజేపీ అని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్లపై కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ చిల్లర గాడు! అన్ని చిల్లర మాటలు మాట్లాడుతారని అని మాస్ సెటైర్లు విసిరారు. కేటీఆర్ పేరు కూడా ఉచ్చరించడం కూడా తనకు ఇష్టం ఉండదని.. అందుకే ఎప్పుడూ ఆయన పేరు ప్రస్తావించనని అన్నారు. కేటీఆర్ కామెంట్లపై తాను స్పందించనని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ లబ్దిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు.కాంగ్రెస్ 'రిజర్వేషన్' ప్రచారం ఫెయిల్ అయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది బాధ్యతారాహిత్యమైన విమర్శ అని కొట్టిపారేశారు. వెనుకబడిన వర్గాలనుంచి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వచ్చారని.. రిజర్వేషన్లు తొలగించరనే విశ్వాసం ప్రజల్లో ఉందని చెప్పు కొచ్చారు. బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తారని చెప్పారు. దేశం, రాష్ట్రంలోఅత్యధిక స్థానాలు బీజేపీ గెలువబోతోందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ పట్ల విపక్షాలు చేస్తున్న వ్యతిరేక ప్రచారం తమకు అంత సానుకూలంగా మారుతోందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు అవకాశం ఇచ్చారని అన్నారు. అంతకుముందు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉందని అన్నారు. ఈసారి మెజార్టీ ఓట్లు, సీట్లు బీజేపీకే వేయాలని నిశ్చయిం చుకున్నారని చెప్పుకొచ్చారు.ఇది చూసి కాంగ్రెస్ పార్టీలో కలవరం పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాల్లో ఈ అసహనం కనబడుతోందన్నారు. బీజేపీ ప్రచారానికి ఊరూరా అద్భుతమైన స్పందన వస్తోందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి.. బీజేపీకే తమ ఓటని చెబుతున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# నీలంకు నీరాజనం

### రాహుల్‌కి గిఫ్ట్ ఇవ్వాలి : శ్రీహరి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మనం ఏమైనా ఇవ్వాలనుకుంటే.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి గిఫ్ట్ ఇవ్వాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి విజ్ఞప్తి చేశారు. దుబ్బాక నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా రాయపోల్ కార్నర్ మీటింగ్ లో శ్రీహరి మాట్లాడారు. మన దేశం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ మండుటెండలో దేశమంతా 4500 కిలోమీటర్లు నడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉత్తర భారతదేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ వేవ్ ఉందని ఇంటెలిజెన్స్, సర్వే రిపోర్ట్ లు చెబుతున్నాయని, రాష్ట్రంలో కూడా ఎంపీ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే దుర్మార్గ పాలనను తుద ముట్టించామో? ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా ముగించేందుకు శ్రమించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఒకప్పుడు రాజకీయాలు వేరు, ఇప్పటి రాజకీయాలు భిన్నంగా ఉన్నాయని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు జరిగేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వెళు న్నారని, ఈ క్రమంలోనే బిసి యువనేత నీలం మధు ముదిరాజ్ కు మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. 80శాతం మంది ఉన్నామని, అవకాశాలు ఇవ్వడం లేదని ప్రతిసారి వేదికలపై చెబుతుంటాం, కానీ బీసీ బిడ్డ నీలం మధు రూపంలో అవకాశం వచ్చిందని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. మధును గెలిపిస్తే పార్లమెంటులో వెనుకబడ్డ జాతుల గొంతుక అయి అభివృద్ధి దోహద పడతాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో కాంగ్రెస్ హామీలు అమలుతో పేదలకు మేలు జరిగింద న్నారు. ఎన్నికల తర్వాత దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి తన వంతుగా దోహదపడుతానని తెలిపారు.

### ఆలోచించి ఓటెయ్యండి : నీలం మధు

రైతుల కన్నీళ్ళకు కారకుడైన వ్యక్తి కావాలో.. ప్రజల కోసమే సేవ చేస్తున్న వ్యక్తి కావాలో? ఒక్కసారి ఆలోచన చేయాలని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు అన్నారు. రాయపోల్ కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. గరీబోళ్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిలబడు తుందన్నారు. బిజెపి మాత్రం ఆదాని అంబానీల కోసం పనిచేస్తోందన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే ధరలు మరింతగా పెరిగిపోతాయని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించండి.. మెదక్ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని నీలం ప్రామిస్ చేశారు.

### దౌల్తాబాద్‌లో...

మెదక్ పార్లమెంట్ నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ లో చేపట్టిన ప్రచారానికి జన నీరాజనం పలికారు. రాయపోలు నుంచి దౌల్తాబాద్ కు చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచారం రోడ్ షో కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ లో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ప్రచార రథంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, స్థానిక ఎంపీటీసీ ఆది వేను,మద్దుల సోమేశ్వర్ రెడ్డి,గాల్ రెడ్డి,మామిడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కార్నర్ మీటింగ్‌లో..

దౌల్తాబాద్ కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బిజెపి కనుక మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, ఉద్యోగాలలో పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో? ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు. దేశంలో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్న బిజెపి ఈసారి అధికారంలోకి వస్తే ధరలు ఆకాశాన్ని అంటుతాయని తెలిపారు.

దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, ఉపాధి కూలీలందరికీ మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఉపాధి కూలీలందరికీ 365 రోజులు పని కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. అలాగే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు కూడా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమిచ్చిందని ప్రశ్నిస్తున్న వారు ఇందిరమ్మ హాయంలో ఇండ్లు, భూములు, పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి బాటలు వేసిన విషయాలను గుర్తించుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని సూచించారు. తనను ఎంపీగా గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ, ఎంపీ నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# రేవంత్ అబద్ధాలకోరు

నేను చేసిన సేవలు, నాకు ప్రజలు ఇచ్చే ఆదరణ చూసి కేసీఆర్ నాకు ఎంపీగా అవకాశం ఇచ్చారని తెలిపారు. ఎంపీగా గెలిపిస్తే ప్రజా సేవకునిగా మీ ముందుకు వచ్చి తోడుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి అధికారులకు ప్రజలకు పరిచయం అనుభవం కలిగిన వ్యక్తిని అన్నారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ నేను సాధారణ మహిళను కాదు ఉక్కు మహిళను అని తెలుసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు. ఐదు సంవత్సరాల నుంచి నర్సాపూర్ గడ్డపై రాజకీయ అనుభవం కలిగి ఎవరికి భయపడకుండా ప్రజా సేవ చేస్తున్నానని పేర్కొన్నారు. కౌడిపల్లి నర్సాపూర్ అడ్డా టిఆర్ఎస్ గా మార్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు మోసపూరిత గ్యారెంటీలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ఈసారి బిఆర్ ఎస్ నురెట్టింపు మెజారిటీతో బి ఆర్ ఎస్ కు ఓట్లు వేయాలని ప్రజలకు సూచించారు. ప్రజలు కార్యకర్తలు భయపడకుండా బిఆర్ఎస్ పార్టీ వైపు ఓట్లు వేసి సేవా కార్యక్రమాలు చేసుకుంటూ నియోజకవర్గాన్ని అభివృ ద్ధిలో ఉంచాలన్నారు. ఎంతమంది నాయకులను ఇబ్బందులకు గురిచేసినా నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ బిజెపి వి బూటకపు మాటలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొ న్నారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు 7500, 500 బోనస్ తో పాటు రైతు బంధు 15000 ఎకరాకు ఇస్తానని మాయమాటలు చెప్పి గద్దెనెక్కి హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపాడు. ఇప్పటికే రైతులు వారి ధాన్యం కోసి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం నిలువ ఉందని, ఇది వరి ధాన్యం కోసే సమయం కాదు నాట్లు వేసే సమయం అని ప్రజలకు సూచించారు. రేవంత్ రెడ్డి యువకుడు చిన్న వయసు నేను కూడా నమ్మి 50 ఎకరాలలో వరి పంట వేసి మోసపోయానని తెలిపారు. అబద్ధం ఆడిన వారికి ఓటుతోనే సమాధానం చెప్పాలన్నారు. రైతు శ్రమకూర్చి పెట్టుబడి పెట్టించిన పంటకు సమయానికి కరెంటు లేక నీరు లేకపోవడంతో నష్టపోతాడు అన్న విషయం గుర్తించినప్పుడే నాయకుని లక్షణాలు ఉంటా యన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పుడే కరెంటు కోతలు ,ట్రాన్స్ఫార్మర్ లు,మోటర్లు కాలిపోతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ హయాంలో 24 గంటల కరెంటు ఇచ్చి రైతులను ఆదుకున్నాడని గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకుని లబ్ధి పొందారున్నారు. పరిపాలించే సత్తా లేకుంటే రాజకీయం చేయొద్దన్నారు. అబద్దాలకోరు రేవంత్ అని ఏది అమలు చేయక ఎందుకోసం పరిపాలిస్తున్నాడని గుర్తు చేశారు. ఉచిత బస్సులతో మహిళలకు గౌరవం పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరాలంటే మూడు లక్షల కోట్లు కావాలని ప్రజలకు సూచించారు. బిజెపి దేవుళ్ళ తో ప్రచారం, కాంగ్రెస్ కులంతో ప్రచారం చేస్తున్నాయని ప్రజలు సేవ చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అబద్ధాలు చెప్పే బిజెపి కాంగ్రెస్ నాయకులకు వార్తలు పెడితే మళ్లీ ప్రజల్లోకి రారని తెలిపారు. బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# రేషన్ కార్డులు..ఆ తరవాత ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్లకు కొంత ఓపిక పట్టండని కోరారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. మంథనిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించాలని వంశీ ఒక యువకుడు, చదువుకున్న వ్యక్తిని అన్నారు. పదిమందికి మంచి జరుగుతుందా అని చూసినోడే ప్రజా నాయకుడని చెప్పారు. కుల బలం, మతబలంతో ఈరోజు తాము రాజకీయాల్లో ఉండాలని రాలేదని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన మూర్ఖత్వాన్ని వెలికి తీసే ప్రయత్నం చేస్తాస్తున్నామని అన్నారు. న్యాయంగా పోయే ఎవరిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టదని చెప్పారు. నాలుగున్నర సంవత్సరాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటదని మీరు కాంగ్రెస్ పార్టీ కాకుండా వేరే ఒక పార్టీకి ఓటు వేస్తే వృధాగానే పోతుందని అన్నారు. అభివృద్ధి జరగాలంటే యువకుడైన మన వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువతను మోసం చేసి బీజేపీ రెండుసార్లు గద్దెనెక్కిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఎంపీగా గడ్డం వంశీని గెలిపిస్తే పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తారన్నారు. పెద్దపల్లిలో ఇవాళ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో కలిసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. శ్రీరాముని తలంబ్రాలు పంపిణీ బీజేపీ ఎన్నికల స్టంటేనన్నారు. మోడీ పాలనలో ధరలు పెరిగాయన్నారు. గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ సెమీ ఫైనల్లో కేసిఆర్ను ఓడించినట్లుగానే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటే అన్నారు. వంశీకృష్ణ ను గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు మాట్లాడుతూ వంశీ గెలిచిన తర్వాత పెద్దపల్లి పార్లమెంటులో ఇండస్ట్రియల్ పార్కు నూటికి నూరు శాతం తీసుకువస్తామన్నారు. అనంతర పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తనను గెలిపిస్తే పెద్దపల్లికి ప్రభుత్వ రంగ సంస్థలను తీసుకువస్తానని స్పష్టం చేశారు.

# అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్

ప్రసంగించారు. స్కూటీలు లేవు గాని...కాంగ్రెసోళ్ల లూటీ మాత్రం మొదలైంది. సిగ్గు లేకుండా ఐదు గ్యారంటీలు అమలు చేసిన అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. లంకెబిందెల ఉంటాయనుకొని వచ్చినా అని అంటున్నాడు. దొంగలు కదా లంకెబిందెల కోసం వెతికేది. రేవంత్ రెడ్డివి అన్ని రోత మాటలే. ఆయన మాటలు వింటుంటే ఈయన మన ముఖ్యమంత్రా అని బాధనిపిస్తోంది. మెడల పేగులు వేసుకుంటా, జేబుల కత్తెర పెట్టుకుంటా అని అంటాడు. సీఎం చేసే పనులా అవి? కాంగ్రెస్ కు ఓటు వేస్తే మేము ఏ హామీలు అమలు చేయకున్నా సరే ప్రజలు మాకే ఓటు వేశారని రేవంత్ రెడ్డి అంటాడు. హామీలు అమలు చేయకపోయినా ఓటు వేస్తే కచ్చితంగా ఇచ్చిన హామీలను ఎగ్గొడతాడు. చోటా భాయ్ కాంగ్రెస్, బడే భాయ్ బీజేపీతో మనకు పోటీ అని అన్నారు. మో అంటే నరేంద్రమోడీ కాదు...నమ్మించి మోసం చేసే వ్యక్తి. రైతుల ఆదాయం డబుల్, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, ఐదు ట్రిలియన్ డాలర్లు, బు÷-లలెట్ ట్రైన్ అన్నాడు. ఒక్కటైనా అయ్యిందా? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇయ్యలే. కృష్ణా నీళ్ల వాటా తేల్చలేదు. ఒక్క పని చేయకుండానే ఓటు వేయమంటారు. ఎందుకంటే గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ గారు కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులను పూర్తి చేసిండు. వాటికి కూడా దేవుళ్ల పేర్లు పెట్టిండు. బీజేపోళ్లు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర కూడా చేస్తున్నారు. అబ్ కీ బార్ 400 అంటున్నారు బీజేపోళ్లు. మరి ఆయన మళ్లీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ను రూ.400 చేస్తడు. సిలిండర్ 1200 లు చేసిన సరే ప్రజలు నాకే ఓటు వేస్తరని ధరలు మరింత పెంచుతాడు. మోదీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్? ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసివంటే చెప్పడు. రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ.పద్నాలున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. పేదలను కొట్టిండు. పెద్దలకు పెట్టిండు. కాకులను కొట్టిండు... గద్దలకు పెట్టిండు. సరిగ్గా ఐదు నెలల కింద జైపాల్ యాదవ్ అన్నను గెలిపించాలని కోరాం. కానీ మీకు ఏం కోపం వచ్చిందో గెలిపియలే. మా ఎమ్మెల్యే ఓడిపోతాడు కానీ..కేసీఆరే సీఎం అవుతారని భావించారు కదా? కల్వకుర్తిలో గతంలో పార్టీ తరఫున ఏమైనా తప్పులు జరిగి ఉంటే మనసులో నుంచి వాటిని తీసేయండి. కరెంట్ కష్టాలు, మోటార్లు కాలే సమస్య మొదలైందా? మార్పు బాగుందా? అని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అనుకునేటోళ్లకు మంచి ఉపాయం చెబుతా. 10-12 సీట్లు ఇస్తే మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. గుంపు మేస్త్రి ఇంటికి పోతాడు. ప్రభుత్వాన్ని నడుపుడంటే పాన్ డబ్బా నడిపినట్లు కాదు రేవంత్ రెడ్డి. పరిపాలన అంటే మాటలు చెప్పినంత సులభం కాదు. ఒక్కసారి మనం మోసపోతే మన తప్పు. రెండోసారి కూడా




మోసపోతే అది మన తప్పే అవుతుంది. అధికారిగా అద్భుతాలు సృష్టించిన మొనగాడు మన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు. ఇలాంటి చదువుకున్న వ్యక్తి పార్లమెంట్ లో ఉంటే మన గౌరవం పెరుగుతుంది. ఎనిమిదేళ్లు సర్వీసు ఉన్నప్పటికీ ప్రజా సేవ కోసం బీఆర్ఎస్ ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎన్నో పదవుల ఇస్తామని ఆశ చూపిన సరే ఆయన బీఆర్ఎస్ లో చేరిండు. కనుక ఓటు వేసే ముందు తప్పకుండా ఆలోచించాలె ఓటు వేయాలె' అని కేటీఆర్ మాట్లాడారు.

## రంజిత్... చేవెళ్లలో పరాజిత్?

దీంతో పాటుగా రంజిత్ రెడ్డి స్థానికేతరుడనే వాదన ప్రజల్లో బలంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ జరగకపోవడం, విద్యుత్ కోతలు ఎక్కువ కావడం, ఆరు గ్యారంటీల అమల్లో కాలయాపన ఇవన్నీ కూడా రంజిత్ రెడ్డికి అపజయం చేకూర్చే విధంగా ఉన్నాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇక్కడి నుండి పాదయాత్ర చేపట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి చేవెళ్ల వేదికయ్యేది. అలాంటి ప్రాంతానికి రంజిత్ రెడ్డి ఏమీ చేయలేదనే అభిప్రాయం ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఓడించేందుకు రంజిత్ రెడ్డి అక్కడే ఉండి తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఇది స్థానిక కాంగ్రెస్ నాయకుల మనసుల్లో బలంగా నాటుకుంది. దీంతో అనేక ప్రాంతాల్లో స్థానిక నాయకులు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. కొన్ని గ్రామాలలోనైతే కాంగ్రెస్ ప్రచారం ఇప్పటికీ ప్రారంభం కాలేదు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి మొదట్లో ఎంపిక అయినట్టుగా వార్తలు వచ్చాయి. ఇక్కడ నాయకత్వం పూర్తిగా ఆమెనే తమ అభ్యర్థని అనుకున్నారు. కానీ అనూహ్యంగా రంజిత్ రెడ్డి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరి, ఇక్కడ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. తమ నాయకురాలికి సీటు రాకపోవడానికి రంజిత్ రెడ్డి కారణం అనే అభిప్రాయంతో తాండూరు నియోజకవర్గంలోని మహేందర్ రెడ్డి వర్గం పూర్తిగా రంజిత్ రెడ్డికి వ్యతిరేకంగా నిలబడుతున్నారు. పరిగి నియోజకవర్గం లోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. వీటన్నిటితో పాటు రంజిత్ రెడ్డి కేవలం తన ఆస్తులను కాపాడుకోవడం కోసం మాత్రమే తాపత్రయ పడుతున్నారు తప్పా, అతనికి ప్రజా సేవ చేయాలనే ఆలోచనే లేదని పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సాధారణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అందుకోసమే హడావిడిగా పార్టీ మారారని, అలాంటి స్వార్థ రాజకీయ నాయకులను గెలిపిస్తే ప్రజలకు అన్యాయం జరుగుతుందని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఎన్నికలకు మరో ఐదు రోజులు సమయం ఉండడంతో ఇంకా ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయో, చివరి రోజు ఓటరు ఎలాంటి తీర్పును ఇస్తాడో వేచి చూడాల్సి ఉంది.

## రెండుగా చీలిన టిడిపి పార్టీ !

కార్యాలయాల్లో రెండు వర్గాలు ఢీకొంటున్నాయి. కాగా గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ నాయకుడు టిడిపి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు కుదిరిన ఒప్పందంతో కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలు ముందు టిడిపి పార్టీ అనూహ్యంగా బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకోవడం ఇక్కడ టిడిపి వర్గాల్లో విభేదాలు భగ్గుమన్నాయి. టిడిపి పినపాక ఇన్చార్జి తాత మాధవి లత చందా మధు మేదరమెట్ల శ్రీనివాసరావు తదితరులు టిడిపి శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పుడు కుదిరిన ఒప్పందంలో భాగంగా టిడిపి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి కాకుండా బిజెపి పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించాలని ఆదేశాలు జారీ చేసినట్లు వారు పేర్కొంటున్నారు. కాగా మరో వర్గానికి చెందిన నాయకులు వాసిరెడ్డి చలపతిరావు వర్గానికి చెందిన మరో గ్రూపు కాంగ్రెస్ సిపిఐ పార్టీలతో చెట్టా పట్టాలు వేసుకుని తిరుగుతుంది. మరో నేత తెలుగు యువత నాయకులు రఘురాం ఆదేశాలు జారీ చేస్తూ టిడిపి జాతి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి పార్టీకి మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ తరుణంలో రెండు వర్గాల మధ్య విభేదాలు తారేస్థాయి కి చేరి అగ్గి లేకుండానే నిప్పు అంటుకుంటున్నాయి. రేపు జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరు ఎవరికి మద్దతిస్తారు మద్దతు ఇవ్వరు అనే విషయం తేలిపోతుంది.

# వ్యతిరేకులను నరికేయండి

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. దీని కోసం పాస్‌పోర్టులు కూడా సిద్ధం చేసుకున్నారన్నారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓడితే అరెస్టు తప్పదనే భయంతో అవినాష్‌రెడ్డి ఉన్నారని.. ఎంపీగా ఆయన గెలిస్తే నేరం గెలిచినట్లేనన్నారు. కడపలో వైకాపా సింగిల్ ప్లేయర్ అంటూ ఇటీవల సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు. వాళ్లే అధికారంలో ఉండాలి.. వాళ్లకు వ్యతిరేకంగా ఉన్నవాళ్లందరినీ నరికేయాలి.. వాళ్లే సింగిల్ ప్లేయర్‌గా ఉండాలి.. భారతి స్ట్రాటజీ ఇదేనా? గొడ్డలితో మిగతా వాళ్లనూ నరికేయండి.. అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్. ప్రజలకు ఎంపీ అందుబాటులో ఉండాలంటే నాకు ఓటెయ్యండి. మీ ఎంపీని జైలులో కలవాలంటే అవినాష్‌రెడ్డికి ఓటెయ్యండి. దేవుడు మా వైపే ఉంటాడు.. గొడ్డలితో నరికే వాళ్ల వైపు కాదు' అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి షర్మిల రేడియో గిఫ్ట్‌గా పంపారు. ఏపీ ప్రజల మన్ కీ బాత్ ఆయన వినాలని కోరారు. ఆయనకు రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని విమర్శించారు. ఏపీ ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. 10 ఏళ్లలో మోదీ చేసిన మోసాలపై 10 ప్రశ్నలు సంధిస్తున్నట్లు షర్మిల చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ,తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తో పొత్తుపెట్టుని.. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డితో ఏ పొత్తు లేదన్నట్టుగా సభల్లో ఆయనను దూషిస్తున్నారని షర్మిల విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ తిప్పలన్నీ కేవలం మైనారిటీ ఓటు బ్యాంక్ కోసం ఆయన చేస్తున్నారని ఆరోపించారు. అంటే హిందూ , టీడీపీ , బీజేపీ ఓటు బ్యాంక్ ఇన్టాక్టుగా చంద్రబాబు పొత్తుతో ఉండాలని.. మిగతా మైనారిటీ ఓటు బ్యాంక్ అంతా జగన్ కార్నర్ చేసుకోగలిగితే.. ఈ రెండు ఓటు బ్యాంక్‌లు మళ్లీ మోదీకే లబ్ధి చేకూరాలన్నది ప్రధాని స్టాటజ్రీ అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీగారు.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పిచ్చోలు కాదు.. ప్రజల గుండెచప్పుడు ఒకసారి వినండి'.. అంటూ షర్మిల టేప్ రికార్డర్ ఆన్ చేశారు. మన్‌కీ బాత్‌లో మోదీ ప్రసంగిస్తుంటారని, ఈ విధంగా ఆయనకు చెబితే అర్థమవుతుందని తమకు అనిపించిందని ఆమె అన్నారు. ఏపీ మన్‌కీ బాత్ ఒకసారి ప్రధాని చెవిలో పడితే బాగుంటుందని ఆమె అన్నారు. 'గత పదేళ్లుగా ఏపీ ప్రజలకు అన్యాయం చేశారని, కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాని మోదీపై పదేళ్లకుగానూ పది చార్జస్‌తో ఒక చార్జ్ షీటు మీకు పంపిస్తున్నాం.. అది మీరు చదవండి.. మీ మీద పది అభియోగాలు ఏమున్నాయో ఒక సారి అర్థం చేసుకోండి.. ఆ చార్జ్ షీటు ప్రకారం ఏపీ ప్రజలకు లిఖితపూర్వంగా క్షమాపణ లేఖ రాసి.. రాష్ట్ర ప్రజల హక్కులన్నీ కాపాడతామని అఫిడవిట్ రాసిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని' షర్మిల అన్నారు.



# ఆచరణకు సాధ్యం కానీ హామీలతో ప్రజలు ఆగం

చేవెళ్ల : అమలుకు సాధ్యం కానీ గ్యారంటీ పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆశతో మభ్యపెట్టి ఆగం చేస్తుందని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ భారీ మెజారిటీ గెలుపే లక్ష్యంగా చేవెళ్ల మండలం అంతారం గ్రామ మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, హస్తెపూర్,నవలాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య, వెంకన్నగూడ, మాజీ ఉపసర్పంచ్ కసిరే వెంకటేష్, ఆధ్వర్యంలో, స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి గడపగడపకు ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కానీ గ్యారంటీ పథకాల హామీలు ఇచ్చి,ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు ఎదుర్కొంటున్నారని, కనీస వసతులు లేక,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్రాగడానికి మంచినీరు, లేక ప్రజలు అలమటించబోతున్నారని అన్నారు. కరెంటు కోతలతో, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, రైతులకు గిట్టుబాటు ధర, మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4000 రూపాయల ఫించను, పెళ్ళికాని ఆడపిల్లలకు, ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్ వంటి పథకాలను నెరవేర్చకుండా తుంగలు తొక్కి కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ఇలాంటి అభివృద్ధి చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ సంస్థలకు కట్టబెడుతూ, నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ పేదవాడి నడ్డి విరుస్తుందని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చిందని మండిపడ్డారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలను అందిస్తామని చెప్పి, మోసం చేస్తుందని,కాంగ్రెస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని, తెలంగాణ గొంతును పార్లమెంటులో వినిపించాలంటే, బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, 96 ఉప కులాలను ఏకం చేసిన, ఉద్యమ నాయకుడు, బీసీ ముద్దుబిడ్డను గెలిపించుకునే సమయం వచ్చిందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఉద్యమకారుడు శేరీరాజు, కురుమ సంఘం అధ్యక్షుడు, కసిరి వెంకటేష్, మాజీ సర్పంచులు శంకర్ పెంటయ్య హినాయత్




వెంకటేష్ మహేష్, ఎర్రోళ్ల మహేందర్, విజయ్ కుమార్ రాజు ముక్రం రాజు చాకలి రవీందర్ నవీన్ ఎల్లయ్య గడ్డమీద శేఖర్,మధ్యల చింటూ, సుధాకర్ రెడ్డి తోట చంద్రశేఖర్ శ్రీనివాస్ గౌడ్ రాములు నరేందర్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి బ్యాగరి సత్యం ప్రవీణ్ కృష్ణ అబ్దుల్ కనీ భాను శ్రీనివాస్ రెడ్డి నర్సింలు రాజు దండు సత్యం గోపాలకృష్ణ భీమ్ రాజు వీరస్వామి వీరాంజనేయులు గౌడ్ ఎల్లన్న పాండు అజయ్ మహేష్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda**

**కూకట్‌పల్లి బ్రాంచ్**
బ్రైట్ సెక్యూరిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 484, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనముచేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును "ఏది ఎక్కడ ఏలా ఉన్నది అది అక్కడ అలా మరియు ఏది ఏలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీ నర్రావుల శ్రీ దివ్య, భర్త: సుదర్శన రెడ్డి నర్రావుల, ఫ్లాట్ నెం. 208, భవ్యాస్ శ్రీ సూర్య అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం. 3, గౌతమి నగర్, నిజాంపేట్, మేడ్చల్, తెలంగాణ-90. ఖాతా నెం. 30560600003316 | మొత్తం బకాయిలు: తేది: 30.04.2024 నాటికి రూ. 8,80,000/- మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర అనుషంగిక ఖర్చులు | Reg. No: TS 08 JM 0715 Chassis No: MAKDF558FN4311725 Engine No: L12B47537643 Model: HONDA AMAZE MMC 1.2 VX MT (1-VTEC) BSVI Colour: Radiant Red Metallic MFG Month/ Year: 06-2022 | రూ. 8,00,000/- (రూపాయలు ఎనిమిది లక్షలు మాత్రమే) | రూ. 80,000/- (రూపాయలు ఎనభై వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖతా పేరు: న్యూ ఇంటర్మీడియరీ అకౌంట్, ఖాతా నెం. 30560015181219, IFSC కోడ్ BARB0KUKATP (Fifth Letter - Zero) బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, కూకట్‌పల్లి బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 11.06.2024, మంగళవారము ఉ. 11.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 10.06.2024, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 07.06.2024న లేదా ఆలోగా ఉ. 10.30 గం.ల నుండి సా. 04.00 గం.లలోగా తనిఖీ చేసుకొనవచ్చును. (పార్కింగ్ యార్డు వద్ద బ్రైట్ సెక్యూరిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 484, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072). ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి ఫోన్ నెం. +91 99898 94455 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు :**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచ్చు లేదా నిరాకరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును స్వీకరించుట/ నిరాకరించుట/వాయిదా/రద్దు చేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 08.05.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా


# అవినీతిలో కాంగ్రెస్, భారాసది ఫెవికాల్ బంధం

మోడీ గురువారం ఉదయం వేములవాడ, హన్మకొండల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విమర్శల దాడి పెంచారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని తమపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. అంతేగాకుండా కాంగ్రెస్ రిజర్వేషన్లపై కుట్రలు చేస్తోందని ప్రజలను హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో కోత పెట్టి ముస్లింలకు ఇవ్వాలని చూస్తోందని, ఈ విషయంలో ఈ వర్గాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక చేశారు. ఇలాంటి రిజర్వేషన్లు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మతపరమైన రిజర్వేషన్లకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తీరుతో ఓబీసీలకు నష్టం జరుగుతుందన్నారు. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అడ్డుపడుతోందన్నారు. మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఇకపోతే అయోధ్యలో భవ్యరామమందిరం నిర్మాణం చేపట్టామని, దీనిని కాంగ్రెస్ బహిష్కరించిందని అన్నారు. రామాలయానికి తెలంగాణ నుంచే ద్వారం అందిందని గుర్తించారు. అయితే అయోధ్య కేసును తిరగ దోడాలని కూడా చూస్తోందని అన్నారు. ఇది నకెంత అవమానమో గుర్తించాలని ప్రజలను మోడీ కోరారు. ఇది మీకు సమ్మతమేనా అని ప్రశ్నించారు. అలాగే ఇంతకాలం ఆదానీ, అంబానీల జపం చేసిన కాంగ్రెస్ ఎన్నికలు రాగానే వారిగురించి మాట్లాడడం లేదని, వారి నుంచి ఎంత ముట్టచెప్పుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రాష్ట్రంలో డబుల్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇక్కడున్న ఒక ఆర్.. ట్యాక్స్ వసూలు చేసి, ఢిల్లీలో ఉన్న మరో ఆర్ కు కప్పం కడుతోందని ప్రధాని మోదీ అన్నారు. వేములవాడ రాజన్న సన్నిధిలో జరిగిన సభలో మోదీ నిప్పులు చెరిగారు. బీజేపీ వేములవాడ సభలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌పై ప్రధాని మోదీ చెలరేగిపోయారు. తెలంగాణ గట్టు మీద తమ ప్రత్యర్థులిద్దరూ ఒక్కటేనని చాటడానికి ఉదాహరణలు, పంచ్‌లతో ప్రధాని మోదీ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కలెక్షన్లలో ట్రిపుల్ ఆర్ సినిమాని డబుల్ ఆర్ ట్యాక్స్ మించిపోయిందని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ట్రిపుల్ ఆర్ సినిమా వెయ్యి కోట్లు సాధిస్తే.. డబుల్ ఆర్ మాత్రం కొన్ని రోజుల్లోనే ఆ విలువను దాటేసిందన్నారు. డబుల్ ఆర్ టాక్స్ నుంచి తెలంగాణను విముక్తి చేయాలన్నారు. అవినీతి సిండికేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ భాగస్వాములంటూ ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ఇందుకు రెండు ఉదాహరణలు చెప్పారు.. కాంగ్రెస్‌పై ఓటుకు నోటు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్– అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం స్కామ్‌పై చర్యలు తీసుకోవట్లేదని ప్రధాని మోదీ ఆరోపించారు.అందుకే అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ తోడుదొంగలని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో వ్యవసాయ, ఆర్థిక సంఘాలని అణచివేసిందని.. మోదీ అన్నారు. ప్రజల ఆశీర్వాదం తో ఐదవ పెద్ద అర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని.. 360 అర్టికల్ రద్దు, రక్షణ అయుధాలు దిగుమతి స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగామని వివరించారు. మే 13న తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాపాలను కడిగి ఖతం చేయాలని..కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్ బీజేపి అభ్యర్థులను గెలిపించాలని మోదీ కోరారు. ఈ మేరకు అబ్యర్థులను వేదికపై ప్రజలకు పరిచయం చేశారు. వీరిని గెలిపిస్తే నేరుగా తనకు మద్దతు తెలిపనట్లని అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి మోడీ వచ్చి వెళ్లారని, తన నమస్కారం తెలిపి ఓటు అడగాలన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా, ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని చెప్పారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందన్నారు. ఇక్కడ ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని వ్యాఖ్యానించారు. సభ ప్రారంభానికి ముందు శ్రీరాజరాజేశ్వరస్వామిని మోదీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'దక్షిణ కాశీ భగవానుడు శ్రీరాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే వచ్చాను. మీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చాం. ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటు న్నాం. కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైంది. ఇక్కడ భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదు. కాంగ్రెస్, భారాసలకు కుటుంబమే తొలి ప్రాధాన్యత.. భాజపా మాత్రం దేశానికే తొలి ప్రాధాన్యం ఇస్తుంది. 'కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం..' ఈ నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయి. భారాస, కాంగ్రెస్ రెండూ ఒకటే.. నాణెళినికి బొమ్మాబొరుసులాంటివి. అవి అవినీతి పార్టీలు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని కాలరాశాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ప్రజల కలలు సాకారమవుతాయని అందరూ భావించారు. కానీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టి కుటుంబ లబ్ది కోసమే భారాస పనిచేసింది. స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ కూడా కుటుంబ ప్రయోజనాల కోసమే పని చేసింది. వంశపారంపర్య రాజకీయాలతో దోపిడీ చేసింది. మాజీ ప్రధాని పీవీని కూడా ఆ పార్టీ అవమానించింది. ఆయన పార్థివ దేహాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించలేదు. పీవీకి భారతరత్న ప్రకటించి భాజపా గౌరవించింది. దేశానికి ఆయన చేసిన సేవ ఎంతో ఉన్నతమైంది. పీవీ కుటుంబంలోని మూడు తరాల సభ్యులను కలిశాను. వారి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నా. అవినీతిలో కాంగ్రెస్, భారాసది ఫెవికాల్ బంధం. ప్రజల ముందు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు. తెరవెనుక మాత్రం అవినీతి సిండికేట్‌గా మారుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది.. అధికారంలోకి వచ్చాక ఆ అవినీతిపై దర్యాప్తు చేయట్లేదు. తెలంగాణ నుంచి దిల్లీ వరకు దేశవ్యాప్తంగా ఆర్‌ఆర్ ట్యాక్సుపైనే చర్చ జరుగుతోందని మోదీ అన్నారు. ఇక్కడి నుంచి నేరుగా హన్మకొండ సమీపంలోని మడికొండలో నిర్వహించాన సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు దూసుకెళ్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. దేశం తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లొద్దన్నారు. కాకతీయ సామ్రాజ్య ప్రతీక వరంగల్..

కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి ఈ నగరాన్ని కాపాడాలన్నారు. వరంగల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరబోతోందని చెప్పారు. నాలుగో దశ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే సీట్లు చూడాలంటే భూతద్దం సరిపోదని ప్రధాని మోదీ అన్నారు. ఇండియా కూటమితో ఏడాదికో ప్రధాని మారుతారని చెప్పారు. ఏడాదికో ప్రదాని ఉంటే.. దేశం బాగుపడుతుందా? అని ప్రశ్నించారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దేశం ఆగం అవుతుందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ సమస్యలు ఉంటాయన్నారు. కుంభకో ణాలు, అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ అని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని చెప్పి.. దాన్ని పంద్రాగస్టుకు తీసుకెళ్లా రని.. దేవుడిపై ఒట్లు వేస్తున్నారని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ ఇచ్చిందా?, ప్రతి మహిళ ఖాతాలో రూ.2500 జమ చేసిందా అని ప్రశ్నించారు. అమరవీరుల కుటుంబాలకు ఇస్తామన్న 250 గజాల జాగ ఏమైందని ప్రధాని నిలదీశారు. రాష్ట్రంలో పవర్ కట్స్, నీళ్ల కరువుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఇక్కడి నుంచి నిలబడ్డ వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేశ్, డాక్టర్ సీతారామ్ నాయక్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే వేముల వాడ సభలో బండి సంజయ్, గోడం నగేశ్, గోమాస శ్రీనివాస్‌లను ప్రజలకు చూపుతూ అత్యదిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వీరిని తన ప్రతినిధులుగా గుర్తించాలన్నారు.


**ADITYA BIRLA CAPITAL**
PROTECTING INVESTING FINANCING ADVISING

**ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరవాల్, గుజరాత్- 362266.
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గొరెగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, మహారాష్ట్ర.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద.
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందు వలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని సారాంశము దిగువ తెలుపబడినవి:
పై వాటికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని వ్రాతపూర్వక/ఇతర పత్రములు మరియు రుణ ఒప్పందంతో చదవబడు చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు కాలమ్(డి)లో తెలుపబడిన సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధముగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ సూచించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోగా ఎబిఎఫ్ఎల్‌కు చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొకసారి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ సెక్యూర్డ్ ఆస్తి(లు) సదరు రుణగ్రహీత ద్వారా ఎబిఎఫ్ఎల్‌కు తనఖాపెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేది | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1 | 1. పంకజ్ జైన్, తండ్రి: రాజేందర్ జైన్ 2. మెస్సర్స్ క్వాలిటీ స్టీల్ సెంటర్, ప్రొప్రైటర్ పంకజ్ జైన్ 3. పూర్ణిమ, భర్త: పంకజ్ జైన్, చిరునామా 1: ఇం.నం. 3ఎ/1, ఫిషర్‌పుర, పికెట్, సికింద్రాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్-500026, మొబైల్ నెం. 9989978345/8977029917, ఇ-మెయిల్ ఐడి: pankajjain200788@gmail.com, చిరునామా 2: 33/46/4/280, కుర్మ బస్తీ, జనరల్ బజార్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003. రుణ ఖాతా సం. ABFLHYDDSB0000093690. | 24.04.2024 & 04.04.2024; రావలసిన బకాయి మొత్తం: 24.04.2024 నాటికి రూ. 42,28,281/- | సికింద్రాబాద్, పికెట్ వద్ద గల 250 చ॥గ॥ల లేదా 209 చ॥మీ॥ల విస్తీర్ణములో 3 గదులతో నిర్మించబడిన భవనము నం. 3/బి కలిగిన యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారి గృహం, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి గృహం. |

చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేది వరకు వెచ్చించిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాతో పైన తెలిపిన తేదీగల సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత స్పష్టముగా తెలుపబడిన విధముగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో సదరు రుణగ్రహీతలు పైన తెలిపిన విధముగా ఎబిఎఫ్ఎల్‌కు చెల్లించుటలో విఫలమైనట్లయితే, వ్యయాలు మరియు పరిణామాల మేరకు సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) నష్టపూచీలపై సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై ఎబిఎఫ్ఎల్ వారు ముందుకు సాగుతారు.
ఎబిఎఫ్ఎల్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద సదరు రుణగ్రహీత/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) నిషేధించబడినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2) క్రింద దీనిని ఆఖరి నోటీసుగా కూడా గమనించగలరు. వారి పూర్తి నష్టపూచీలు, బాధ్యత & వ్యయాల మేరకు రుణగ్రహీత(ల)కు వ్యతిరేఖముగా పైన తెలుపబడిన హక్కులలో అన్నిటిని లేదా ఏదేనిని ఎబిఎఫ్ఎల్ వినియోగించుకుంటుందని ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరం లేదు.

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
తేది: 09.05.2024
సం/- అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్


# ఉత్తరాది రైతులు మోడీ మెడలు వంచారు

**ఆర్మూర్:** పంజాబ్, హరియాణా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్.. ఆర్మూర్ రైతులు అదేబాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో భాజపా, భారాసపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను ఆ తర్వాత కవిత మరిచారని విమర్శించారు. పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారన్నారు. 2019లో రాజ్‌నాథ్‌సింగ్‌ను తీసుకొచ్చి పసుపుబోర్డుపై ప్రకటన చేయించిన అర్వింద్, ఇప్పుడు మోదీని తీసుకొచ్చి మళ్లీ అదే మాట చెప్పించారని ఎద్దేవా చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా మోదీ ఇలాగే హామీ ఇచ్చి కాలయాపన చేస్తారా అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డిని గెలిపిస్తే ఆర్మూర్‌ను అభివృద్ధిపథంలో ముందుం చుతానని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి...చెప్పిన అబద్దాన్నే మోదీ మళ్లీ చెబుతున్నారని ఫైర్ అయ్యారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. బీజేపీ అభ్యర్థికి అహంకారం ఎక్కువని ఫైర్ అయ్యారు. రైతు కష్టమేమిటో జీవన్ రెడ్డికి తెలుసన్నారు. పోరాటపటిమ ఉన్నవాళ్లు ఆర్మూర్ రైతులని అన్నారు. 69 లక్షల మంది రైతులకు రైతుభరోసా ఇచ్చామని తెలిపారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. హరీశ్ రాజీనామాను జేబులో పెట్టుకోవాలని సిద్ధిపేటకు ఆయన పీడను వదిలిస్తానని చెప్పారు. నల్లా చట్టాలపై మోదీ మెడలు వంచిన చరిత్ర రైతులదని అన్నారు. కోడ్ ముగిసిన వెంటనే చక్కెర రైతులను ఆదుకుంటా మని చెప్పారు. కేసీఆర్ సవాళ్ల పైన నిలబడే వ్యక్తేనా అని ప్రశ్నించారు. అమరవీరుల స్థుపం కాడ కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని అన్నారు. ఆర్మూర్ కు మున్సిపల్ కార్యాలయానికి రూ, 16 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఒక్క అవకాశం జీవన్ రెడ్డికి ఇవ్వండని కోరారు. పసుపు బోర్డు రావాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# అబద్ధపు హామీల కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోకాలం నిలవదు

**చేతికి ఓటేస్తే రైతు బంధుకు చెయ్యిస్తరు - ప్రజలు కేసీఆర్ కోసం వేచి చూస్తున్నారు - కేసముద్రం మండల ఎంపీపీ వోలం చంద్రమోహన్**

**కేసముద్రం, మే 8 (నినాదం న్యూస్)** : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఐదు నెలల్లోనే ప్రజావిశ్వాసం కోల్పోయిందని కేసముద్రం ఎంపీపీ వోలం చంద్రమోహన్ ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం ప్రచారం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి మాటలనుగానీ, కాంగ్రెస్ పార్టీనిగానీ మరోమారు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అందుకే ముఖ్యమంత్రి జనజాతర పేరుతో పెడుతున్న ఎన్నికల సభలు జనంరాక వెలవెలబోతున్నాయని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేసి ఎంతో తప్పు చేశామని బాధపడుతున్న తెలంగాణ ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ సభలకు జనం తండోపతండాలుగా తరలి రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. మళ్లీ కెసిఆర్ పాలన కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారనితెలిపారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై కసితో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించబోతున్నారని ఎంపీపీ చంద్రమోహన్ స్పష్టం చేశారు. ఈసారి కారు గుర్తుకి సైలెంట్ ఓటింగ్ పడబోతోందని ఎంపిపి జోష్యం చెప్పారు, మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలుచుకుంటుందని ధీమావ్యక్తంచేసారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి 10 నుంచి 12 ఎంపీ స్థానాలు వస్తాయన్నారు. కేంద్రంలో రాబోయే సంకీర్ణ ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు చక్రం తిప్పుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలైనాయని ఎంపిపి ఎద్దేవా చేశారు. త్రాగడానికి మంచినీళ్లు సక్రమంగా అందే పరిస్థితి లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభద్రతాభావంలో ఉన్నారని, ఓటుకు నోటు కేసులో తీర్పు తనకు వ్యతిరేకంగా వస్తుందనే ముందు చూపుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం సీఎం పదవికి తగినవాడే అని అంటున్నాడని ఎంపీపీ తెలిపారు. నాయకుల నడుమ ఆధిపత్య పోరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కుప్పకూలిపోవచ్చని, ఈ రాష్ట్రానికి మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మధ్యంతర ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కల్యాణలక్ష్మి చెక్కు బౌన్స్ కావడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఏఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయడం చేతకాని రేవంత్ రెడ్డి తన పదవి హోదా మరచి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. ముందుగా ఆయన మాట్లాడే భాష తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఆయనలా మాట్లాడడం అందరికీ వచ్చుని కానీ సంస్కారం అడ్డు వస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక 5 నెలల్లోనే ఆపసోపాలు పడుతున్న సీఎం రేవంత్రెడ్డి ఇక ఈ ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాలపాటు ఎలా నడుపుతారని హేళన చేశారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని విడిచి వెళ్లే వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ భ్రమలకు లొంగి పార్టీ విడిచి వెళ్లిన వారు తిరిగి రావడానికి ప్రాధేయ పడుతున్నారని అన్నారు. ఇక పార్టీలో ఉంటూ కాంగ్రెస్ వాళ్లతో టచ్లో ఉన్న లీడర్లను గుర్తించి పార్లమెంటు ఎన్నికల అనంతరం తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారని కేసముద్రం మండలం ఎంపిపి ఓలం చంద్రమోహన్ బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గూగుల్ వీరు నాయక్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్ పర్సన్ నీలం సువాసిని దుర్గేష్,కో ఆప్షన్ నజ్జు,మండల ఉపాధ్యక్షుడు రేణికుంట్ల సుధాకర్, మాజీ మండల అధ్యక్షుడు గుంజపొడుగు కొమ్మాల్, మాజీ టౌన్ అధ్యక్షులు ముత్యాల శివకుమార్, నల్ల కిరణ్, మాజీ వార్డు సభ్యులు నరసింగం వెంకటేశ్వర్లు, దోనపర్తి లలిత, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మిట్ట గడపల మహేందర్, రాజేష్, జీకే, గొట్టం లక్ష్మణ్ పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ గడ్డా...
# కాంగ్రెస్ అడ్డా : కాంగ్రెస్

**సికింద్రాబాద్ (నినాదం న్యూస్)** :సికింద్రాబాద్‌లో ఎగరబోయేది కాంగ్రెస్ జెండా.. సీతాఫల్ మండి, బౌద్ధ నగర్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌తో కలిసి మహా పాదయాత్రలో జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు.



పాదయాత్ర, రోడ్ షో లో కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ప్రచారం..
సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార నేప థ్యంలో బుధవారం సాయంత్రం సీతాఫల్ మండి, బౌద్ధ నగర్ డివిజన్లలో ఎంపీ అభ్యర్థి దానం నాగేం దర్‌తో కలిసి మహా పాదయాత్రలో పాల్గొని హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరిన జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచి అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళుతుందని, అదే విధంగా కేంద్రం లో మార్పు వచ్చి యావత్ దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలంటే అది కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని.. కావున ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకే అండగా నిలిచి, దేశ అభివృద్ధికి, సికింద్రాబాద్ ప్రగతిలో తమ ఓటు ద్వారా కీలక పాత్ర పోషించి అభివృద్ధిలో భాగస్వామ్యం అవాలని ఓటరు మహాశయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆదేం సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ గొంతు పార్లమెంట్లో వినిపించాలంటే నామాను గెలిపించండి - సండ్ర

**పెనుబల్లి మే 8 (నినాదం న్యూస్)** పెనుబల్లి మండల పరిధిలోని వి యం బంజర్ రింగ్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కాంక్షిస్తూ... కార్నర్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ బంద్ అయిందని, అలాగే తులం బంగారం ఏమైందని అలిమి గాని పథకాలతో మోసం చేశారని ఎద్దేవ చేశారు. 70 ఏళ్ల నాటి కోరికను తెలంగాణను కొట్లాడి తీసుకొచ్చింది కేసీఆర్ యేనని అన్నారు. ఖమ్మం లోకల్ బిడ్డ, రైతు బిడ్డ అయిన నన్ను ఆదరించి ఓటేసి గెలిపించాలని నామ కోరారు. ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ..... నిరుపేదలను దెబ్బతీసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన మండిపడ్డారు. అబద్దాలను మూటగట్టి కాంగ్రెస్ అధికారులకు వచ్చిందని మళ్లీ అదే అబద్ధాలతో పార్లమెంట్ ఎన్నికలతో మళ్లీ మీ ముందుకు వస్తారని మోసపోవద్దని హితవు పలికారు. చిన్న చిన్న వాటికి ఆశపడి బంగారు తెలంగాణ సాధించిన వ్యక్తి కెసిఆర్ ని పక్కన పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి చేసే నాయకుడు మన తెలంగాణ కోసం ఢిల్లీలో కొట్లాడే వ్యక్తి నామా నాగేశ్వరరావును అత్యధిక ఓట్ల మెజార్టీ గెలిపించి తీరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జడ్పిటిసి మోహన్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, కోటగిరి సుధాకర్ బాబు, మందడపు అశోక్ కుమార్, వంగా గిరిజపతిరావు, ఎలమర్తి శ్రీనివాసరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, చెక్కిన లక్ష్మణరావు, లగడపాటి శ్రీను, పర్స రామకృష్ణ , గోదా చెన్నారావు, భూక్య ప్రసాద్, తేళ్లూరు నాగేశ్వరరావు, గౌస్, కాకా సీతారాములు, కొత్తకొండ్ల అప్పారావు, దొడ్డపనేని రవి, తడికమళ్ళ తాతారావు, ప్రకాష్, ఆవిటి మారేశ్వరరావు, రాజవరపు హరికృష్ణ, మల్లెల సతీష్, పొట్లపల్లి నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# ప్రజలకు ఉపశమనం..
# రైతులకు శాపం !

తీక్షణమైన ఎండలతో అల్లాడిపోయిన జనాలకు ఉపశమనం కలిగింది. భానుడి ఉగ్రరూపంతో దస్సిన ప్రాణాలకు సత్తువ వచ్చింది. పోయినా ప్రాణాలు వచ్చాయన్న సంతోషం కలిగింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఆరుగాలం కష్టడే రైతన్నలు మాత్రం కుప్పకూలిపోయారు. అక్కడక్కడా పంటలు కోసి అమ్మకానికి సిద్ధంగా పెట్టుకున్న పంటలన్నీ వర్షార్ణం అయ్యాయి. వీరికి ఎండలను మించిన బాధ ఇప్పుడు చుట్టుకుంది. అకాల వర్షాలు ఉంటా యని గత వారం రోజుల ముందే హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది. ఒకరోజు ముందు కూడా హెచ్చరించింది. అయినా ధాన్యం కాపాడడంలో చర్చు తీసుకోవడంలో అధికారులు విఫలం అయ్యారు. ప్రధానంగా మార్కెట్ యార్డులకు తీసుకుని వచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, రైతులకు డబ్బులు చెల్లించడంలో అధికారులు విఫలమయ్యారు. ఇది మార్కెటింగ్ అధికారుల వైఫల్యంగా చూడాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది కనిపించింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం పిడుగుల వాన కురిసింది. భారీ వర్షానికి, ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడింది. అరటి, మామిడి పంటలకు నష్టం వాటిల్లింది. పిడుగుపాట్లకు ఐదుగురు, వేర్వేరు ఘటనల్లో మరో ఇద్దరు మొత్తం ఏడుగురు మృత్యువాత పడ్డారు. ఈ క్రమంలో రైతులు చెమటోడ్చి తెచ్చిన ధాన్య వర్షార్పణం అయ్యింది. ఇలాంటి వారిని గుర్తించి వెంటనే సాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇకపోతే పంట కోతకు వచ్చిన దశలో కొట్టుకు పోయిన వారి బాధ మరోటి. కొద్ది రోజుల్లో పంటను కోద్దామని అనుకున్న సమయంలో అకాల వర్షం బాగా దెబ్బతీసింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో అన్నదాతకు అపారనష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు, నింపిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. పండ్లు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. మామిడి కాయలు నేలరాలాయి. ఈదురుగాలులకు పలుచోట్ల ఇండ్ల పైకప్పు రేకులు ఎరిగిపడ్డాయి. విద్యుత్తు స్తంభాలు, భారీ వృక్షాలు నేలకూలాయి. పలుచోట్ల పిడుగులు పడటంతో మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ఎపిలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. రహదారులపై భారీ వృక్షాలు నేలకూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకుగురయ్యారు. సిద్దిపేట జిల్లా రాయపోల్, మిరుదొడ్డి, కుకునూరుపల్లి, కొండపాక, గజ్వేల్ మండలాల్లో మంగళవారం కురిసిన వానకు ధాన్యం తడిసింది. సిద్దిపేట మార్కెట్ యార్డులో పోసిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో బలమైన ఈదురుగాలులకు విద్యుత్తు స్తంభాలు, చెట్లు విరిగి పడ్డాయి. పిట్టలగూడెంలో గాలివానకు రేకుల ఇండ్లు ధ్వంసమయ్యాయి. చేర్యాల మండలంలోని వీరన్నపేటలో రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో మామిడి కాయలు రాలి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పర్ణశాలలో ఈదురు గాలులకు పలు షాపులు, ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయి పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల చెట్లు కూలగా, విద్యుత్తు స్తంభాలు విరిగాయి. గణపురం, మహదేవపూర్, పలిమెల మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ములుగు, ఏటూరునాగారం, మంగపేట, గోవిందరావుపేట, వెంకటాపూర్, వెంకటాపురం మండలాల్లో ధాన్యం రాశులు తడిశాయి. ఖానాపురం, ఆత్మకూరు, చెన్నారావుపేట, వర్ధన్నపేట మండలాల్లో ఈదురుగాలులకు పలువురి ఇంటిపై కప్పులు ఎగిరిపడ్డాయి. జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, రఘునాథపల్లి, స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూరు మండలాల్లో మామిడి కాయలు రాలడం, కూరగాయలు, పండ్ల తోటలకు స్వల్పంగా నష్టం వాటిల్లింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లోనే ఆరబోసిన ధాన్యం తడిసిముద్దయింది. చొప్పదండి, గంగాధరలోని మార్కెట్‌లోనూ ధాన్యం తడిసింది. సీతారాంపూర్‌లో విద్యుత్తు స్తంభాలు నేలకూలాయి. లంబాడి పల్లె గాగిరెడ్డిపల్లి రహదారి మధ్య చెట్టు విరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం తడిసిపోగా, పలువురి ధాన్యం నీటిలో కొట్టుకపోయింది. ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. ధర్మారం, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిముద్దయింది. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని కొనుగోలు కేంద్రాల్లోనూ ధాన్యం తడిసి ముద్దయింది. మక్కపంట నేలవాలింది. గాలికి మామిడికాయలు పూర్తిగా నేలరాలాయి. బొప్పాయి చెట్లు నెలకొరిగాయి. రంగారెడ్డి జిల్లా జోగిపేట వ్యవసాయ మార్కెట్‌తోపాటు చింతకుంట కొనుగోలు కేంద్రాలు, రంసాన్‌పల్లి, దానంపల్లి, మాసన్‌పల్లి, ఎర్రారం శివారుల్లో రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసిసోయింది. హత్నూర, మాధుర గ్రామాల్లో ధాన్యం బస్తాలు తడిశాయి. పెద్దమందడి మండలం అల్వాల గ్రామ శివారులో పిడుగుపాటుకు 48 గొర్రెలు మృతి చెందాయి. ఈ నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది. ఎన్నికల పర్యటనల్లో బిజీగా ఉన్నప్పటకి ముఖ్యమంత్రులు వెంటనే సర్వే నిర్వహించాల్సి ఉంది. నష్పోయిన రైతులను ఉదారంగా ఆదుకోవాలి. అప్పుడే వారిలో భరోసా వస్తుంది. ఇకముందు వర్షాల హెచ్చరికలు రాగానే క్షేత్రస్థాయిలో రైతులను అప్రమత్తం చేసి పంటలను కాపాడాలి. అలాంటి వ్యవస్థను బలోపేతం చేయాలి. అప్పుడుపంటనష్టాన్నితగ్గించుకోగలం అని గుర్తించాలి.

# పద కవితా పితామహుడు అన్నమాచార్యుడు



దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 – ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశు కవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్చ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమా చార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకు న్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతా గ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు. అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభి మానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌ ముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

# మంగళకరమైన మాసం వైశాఖం



సంవత్సరంలో రెండవ మాసమైన వైశాఖానికి ప్రత్యేకత ఉంది. వైశాఖ మాస ప్రాతఃకాల స్నానాచరణకాక, ఈ మాసంలో ఎన్నో జయంతులు జరపడం సనాతన సాంప్రదాయంగా వస్తున్నది. వైశాఖ శుద్ధ తదియ బలరామ జయంతి, పంచమి శంకర భగవత్పాదుల జయంతి, షష్టి రామానుజా చార్యుల జయంతి, ద్వాదశి పరశురామ జయంతి, చతుర్దశి నరసింహ జయంతి, వైశాఖ పూర్ణిమ బుద్ధ జయంతి, శరభ జయంతి, కూర్మ జయంతి, వైశాఖ బహుళ విదియ నాడు నారద జయంతిలు జరుపు కోవడం జరుగుతున్నది. వైశాఖ శుద్ధ పాడ్యమి మొదలుకుని నెల రోజుల పాటు ప్రాత:కాల స్నానం, నెల రోజుల పాటు రావి చెట్టుకు నీరు పోసి ప్రదక్షిణలు ఆచరించడం పరిపాటి. శుక్ల పక్ష తృతీయ అక్ష తదియగా సుపరిచితమైనది. ఆరోజే సింహాచలపతికి చందనో త్సవం నిర్వహిస్తారు. విష్ణుపూజ, త్రిలోచన గౌరీ పూజలు తృతీయ నాడే చేయడాన్ని పురుషార్థ చింతా మణి వివరిసున్నది. అక్ష తృతీయ నాడే నూట తొంభై ఆరు వేల మానవ సంవత్సరాల త్రేతాయుగ ప్రారంభ దినమని అమాదేర్ జ్యోతిష గ్రంథం తెలుపు తున్నది. గంగానది జహ్నుముని చెవినుండి సప్తమి నాడు పుట్టినట్లు చతుర్వర్గ చింతామణి కథనం. శుద్ధ ఏకాదశి మోహిన్యేకాదశిగా, బహుళ ఏకాదశి ఆపర ఏకాదశి గా చెప్ప బడింది. బహుళ చతుర్దశి శివపూజ, సావిత్రీ వ్రతాచారణ గావిస్తారు. ఈ మాసంలోనే నరసింహ నవరా త్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే అక్ష తృతీయ నాడు ఆంధ్ర కర్షకులు తాటి చెట్టును కేతనంపై నిలుపు కుని, ప్రధాన సాధనమైన నాగలిని ఆయుధంగా కలిగినన బలరాముని జయంతి రోజున తమ పొలాలలో, గృహస్థులు తమ ఇళ్ళలోని పెరళ్ళలో కూర పాదులు పాతడాన్ని ఆచరిస్తారు. అవి యథా కాలాన మెలకెత్తి, భరణి, కృతిక కార్తెలలో ఎండలను తట్టుకుంటూ నెమ్మదిగా ఎదుగుతూ ముంగిళ్ళు చల్ల బడడంతో ఏపుగా ఎదిగి ఆకర్షణీయంగా కాస్తాయి. కార్తీక మాఘమాసాల తర్వాత అంతటి మహత్యాన్ని కలిగి ఉన్న పుణ్యప్రద మాసం వైశాఖం. పూర్ణిమ తిథినాడు విశాఖ నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసానికి వైశాఖ మాసం అనే పేరు ఏర్పడింది. ఆధ్యాత్మికత, పవిత్రత, దైవశక్తి ఉన్న నెలల్లో వైశాఖ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది.

వసంత ఋతువులో రెండవ మాసం వైశాఖ మాసం. 'మాధవ' మాసమని పిలువబడే వైశాఖ మాసం లక్ష్మీ నారాయణుల ఆరాధనకు చాలా ప్రసిద్ధమైనది. శ్రీ కృష్ణుడు అక్షయ తృతీయ ప్రాముఖ్యత గురించి ధర్మరాజుకు జ్ఞానోదయం చేసినట్లు పౌరాణికులు చెపుతారు. వైశాఖంలో రకరకాల వ్రతాలు ఆచరిస్తారు. వైశాఖ మాసంలో సూర్యుడు మేష సంక్రమణంలో ఉండగా ప్రాత: స్నానం చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. వైశాఖ మాసం దాన ధర్మాలకు ఎంతో పుణ్య ప్రదమైన మాసంగా పురాణాలలో చెప్పబడింది. మహా విష్ణువు కు ప్రీతి కరమైన ఈ వైశాఖ మాసంలో తులసి దళాలతో శ్రీ మహావిష్ణువు ను లక్ష్మీ దేవితో కలిపి పూజించిన ముక్తి దాయకం. అలాగే శివునకు ఈ మాసమంతా అభిషేకం చేస్తే అది ఆధ్యాత్మిక ఆది భౌతిక ఆదిదైవిక ఇబ్బందులను తొలగించి మనశ్శాంతినిస్తుంది. ఈ మాసం లో ఏక భుక్తం, నక్తం ఉత్తమంగా చెప్పబడింది. వైశాఖ మాసం అందరు దేవతలకు పూజనీయమైనది, యజ్ఞ యాగాదులకు, తపస్సులకు, పూజాదికాలకు, దాన ధర్మాలకు అత్యధిక ఫలమిచ్చి శాంతినిచ్చి కోరికలను తీరుస్తుంది. వైశాఖంలో ఉదకుంభ దానము...నీటితో కూడిన పాత్ర లేదా కుండ దానం చేయడం, దాహం తీర్చగల చలివేంద్రములు ఏర్పాటు చేసి మంచినీరు అందించడం పుణ్యప్రదం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సైబరాబాద్ ఎస్ఓటి పోలీసుల వాహన తనిఖీలలో 3.16 కోట్ల విలువైన నగదు, బంగారం, వెండి స్వాధీనం





**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు చేపట్టిన వాహన తనిఖీలలో భారీగా నగదుతో పాటు బంగారం వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఎస్వోటీ పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన నగదు బంగారం వెండి కి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

కేసు 1..

ఎస్ ఓ టి బాలానగర్ టీం, బాచుపల్లి పోలీసులు సంయుక్తంగా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిమితుల్లో వాహన తనిఖీలు నిర్వహించి, టీఎస్ 09 ఈ ఎన్ 3522, టీఎస్ 08 జి ఎల్ 1767 నంబర్ గల రెండు హెూండా యాక్టివా వాహనాలను పట్టుకున్నారు. వారి వద్ద నుండి లెక్కల్లో చూపని రూ.22 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో లెక్కల్లో చూపని డబ్బును రవాణా చేస్తున్నప్పుడు ఒక ద్విచక్ర వాహనదారుడు ముందు అనుసరిస్తూ పోలీసుల తనిఖీలను తప్పించుకుంటున్నారు. బాచుపల్లి పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నెంబర్ 1...

1) పి.అఖిల్ %ం/శీ% పి.దత్తు, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: బి సి డి (ముదిరాజ్) , వృత్తి: తెలంగాణ గోల్డ్ బయ్యర్స్‌లో మార్కెటింగ్, నివాసం: శ్రీ కృష్ణ నగర్ కాలనీ, పికెట్, సికింద్రాబాద్. 2) కె సాక్షి కిరణ్ తండ్రి కే బాలరాజు, వయస్సు 24, వృత్తి: తెలంగాణ గోల్డ్ బయ్యర్స్, నివాసం బుద్ధ నగర్, బోడుప్పల్, హైదరాబాద్‌లో మార్కెటింగ్. వీరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

కేసు 2.....

ఎస్ ఓ టి మేడ్చల్ టీమ్, మేడ్చల్ పోలీసులు మేడ్చల్ టౌన్ లో వాహన తనిఖీలు నిర్వహించారు. డబ్బులు రవాణా చేస్తున్న (%హ×ూజూ%) ఎస్ ఐ ఎస్ సి ఓ సేఫ్ గార్డ్ వాహనం సంఖ్య టి జి10 టీ 0254ని తనిఖీ చేశారు. ఈ వాహనంలో క్యూఆర్ కోడ్ లేదా ఈ సి ఐ అనుమతి లేకుండా 5 సీల్డ్ బాక్స్‌లలో 24 లక్షల 91 వేయి 700 నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని మేడ్చల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేసు......

ఎస్ ఓ టి బాలానగర్ టీం, కూకట్‌పల్లి పోలీసులు సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించగా, తనిఖీ బృందం ఆపి, రేడియంట్ లాజిస్టిక్స్ వాహనం టీఎస్ 11 యు డి 2560 వాహనంలో (రూ 2,63,845/లు) క్యూఆర్ కోడ్ లేదా ఈసీఐ అనుమతి లేకుండా తరలిస్తున్న రెండు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల నలభై ఐదు రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. కూకట్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేసు 4 ..

ఎస్ ఓ టి బాలానగర్ టీం, కూకట్‌పల్లి పోలీసులు కూకట్‌పల్లి పీఎస్ పరిధిలోని రామ్ దేవ్ హాస్పిటల్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించగా, తనిఖీ బృందం బి వి సి లాజిస్టిక్స్ గోల్డ్, సిల్వర్ తీసుకెళ్తున్న పి.బి 65 ఏ జెడ్ 6739 వాహనాన్ని ఆపి తనిఖీ చయగా 04 కేజీల బంగారం విలువ రూ. 2,64,00,000/- (రెండు కోట్ల 64 లక్షలు) వెండి 04 కేజీల వెండి విలువ రూ. 2,80,000/-.( రెండు లక్షల ఎనభై వేలు) మొత్తం విలువ రూ. 2,66,80,000/-(రెండు కోట్ల 66 లక్షల 80 వేలు) సరైన అనుమతులు, కావలసిన సరియైన పత్రాలు లేకుండా తరలిస్తుండడంతో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు . కూకట్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అల్లూరి స్ఫూర్తితో గిరిజనులకు అండ

## చట్టాలు ఎన్ని ఉన్నా దక్కని భరోసా - న్యాయం కోసం నిరంతరం పోరాటం

తెలుగుజాతి స్ఫూర్తి ప్రదాత, ఆదివాసీల ఆరాధ్య నేత అల్లూరి సీతారామరాజు అమరుడై వందేళ్లు పూర్తి చేసుకుని వందా ఒకటో సంవత్సరంలో అడుగుపెట్టబోతోంది. 1924 మే7న అల్లూరి సీతారామరాజును చెట్టుకు కట్టి కాల్చి చంపారు. ఆనాటికీ నేటికీ గిరిజనుల జీవితాల్లో ఎలాంటిమార్పు చోటు చేసుకోలేదు. ఆనాటి దోపిడీ వ్యవహారం ఇంకాకొనసాగుతోంది. ఆదివాసుల హక్కులను స్వతంత్ర భారతంలోనూ కాలరాస్తున్నారు. భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు కొన్ని రక్షణలు, హక్కులు కల్పిస్తూ 5,6 షెడ్యూళ్లలో పొందుపర్చారు. షెడ్యూల్ ప్రాంతంలో ఎన్ని చట్టాలు వచ్చినా అవేవీ అమలు కావడం లేదు. 1/70చట్టం ఉన్నప్పటికీ ఉత్తరాంధ్ర–గోదావరి మన్యంలో వేలాది ఎకరాలు అన్యాక్రాం తమైపోయాయి. వీటిని గిరిజనేతర భూస్వాములు నేటికీ చట్టవి రుద్ధంగా అనుభవిస్తున్నారు. కాంగ్రెస్ పాలన లో కేంద్రప్రభుత్వం అటవీ రక్షణ చట్టం తీసుకు వచ్చింది. ఈ చట్టం ఆదివాసీలకు అటవీ హక్కులు కల్పించి నప్పటికీ, వారి సాగు భూమికి,పోడు భూమికి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు నిరాకరిస్తూ వచ్చాయి. పోడు భూముల హక్కుల కోసం పోరాడుతున్న ఆదివాసీలపై అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపిస్తున్నారు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేదు. షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలు ఉన్నప్పటికీ మైదాన ప్రాంత కాంట్రాక్టర్లు, పాలకపక్ష నేతలు యథేచ్ఛగా గనులు తవ్వి వందల కోట్లు ఆర్జిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రధానంగా ఆదివాసీ కుటుంబాలే భూమిని, ఊరును, ఉపాధిని కోల్పోయారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా వారికి న్యాయమైన నష్టపరిహారం ఇవ్వడంలేదు. షెడ్యూల్ ప్రాంతంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు లేవు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీల ఉద్యోగాలకు జీవో నెం:3 రక్షణగా ఉండేది. దానిని సుప్రీం కోర్టు కొట్టివేసింది. అనేక ఆదివాసీ వ్యతిరేక చర్యలు చేపట్టి ఆదివాసీల అస్థిత్వానికే ప్రమాదం తెచ్చిపెడుతోంది. ఆదివాసీ చట్టాలను సవరించి, రద్దుపర్చి తీవ్ర అన్యాయం చేస్తోంది. తెగల మధ్య అనైక్యతను పెంచే కుట్రలను చేస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడంలేదు. షెడ్యూల్ ప్రాంత చట్టాలను అమలు చేయడం లేదు. షెడ్యూల్ ప్రాంతంలో పంచాయతీలకు పీసా చట్టం ఉన్నప్పటికీ అమలు చేయడం లేదు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతర భూస్వాముల, వ్యాపారుల, కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తున్నాయి.ఆదివాసీ లకు అన్యాయం చేస్తు న్నాయి. నాడు బ్రిటిష్ ప్రభుత్వం ఆదివాసీలతో రోడ్లు, ఘాట్ రోడ్లు వేయించేది. కూలీ చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయించేవారు. బ్రిటిష్ అటవీ విధానాన్ని కఠినంగా అమలు జరిపి ఆదివాసీ ల సాంప్రదాయక పోడు వ్యవసాయాన్ని నిషేధించారు. అటవీ ఉత్పత్తులను సేకరించడంపై ఆంక్షలు విధించారు. బ్రిటిష్ రెవెన్యూ చట్టాలు ఆదివాసీల స్వంత భూములు కోల్పోయే పరిస్థితి తీసుకు వచ్చింది. విశాఖ–గోదావరి మన్యంలో తమ జీవనానికి ఏకైక ఆధారమైన భూములను ఆదివాసీలు పెద్ద ఎత్తున కోల్పోయారు. దీనికి తోడు మైదాన ప్రాంతం నుండి వచ్చిన వ్యాపారులు, అటవీ కాంట్రాక్టర్‌ల్లు యథేచ్ఛగా దోపిడీ సాగించడం, గిరిజనేతరులు పెద్ద ఎత్తున భూముల్ని స్వాధీనం చేసుకోవడం ఆదివాసీల సంప్రదాయ జీవన పరిస్థితిని అతలాకుతలం చేసింది. వారిలో తిరుగుబాటు ఆలోచనలకు కారణమైంది.

అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో...

ఆదివాసీల మౌలిక సమస్యల పరిష్కారం కోసం, బ్రిటిష్ వలస పాలన అంతంకోసం 1922 ఆగష్టు నుండి 1924 జూన్ వరకు విశాఖ,గోదావరి మన్య ప్రాంతంలో మహోధృ త పోరాటం సాగింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన ఈ పోరు స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మన్యం విప్లవంగా ప్రాచుర్యం పొందింది. మన్య విప్లవం ప్రారంభమై వంద సంవత్సరాలవుతోంది. ఆ పోరాట లక్ష్యాలు నేటికీ నెరవేరలేదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఓడించి దేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్ళు అయ్యింది. కానీ దోపిడీ, పెత్తనం పోలేదు. తెల్లదొరలు పోయి నల్లదొరల పాలన వచ్చినా ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు. దేశ సంపదను సామ్రాజ్యవాదులకు కట్టబెట్టే విధానాలతో దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తోంది. అల్లూరి మన్య విప్లవ పోరాట లక్ష్యమైన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నేడు మరింతగా ముందుకు తీసుకోపోవాల్సి ఉంది. అల్లూరి, మన్య పోరాట ఆదివాసీలు ఏ మౌలిక సమస్యల పరిష్కారం కోసమైతే పోరాడారో అవి నేటికీ పరిష్కారం కాలేదు. ఆదివాసీ గూడేలన్నింటినీ పర్యటించి ఈ పరిస్థితులను అధ్యయనం చేసిన అల్లూరి మన్యం పోరాటానికి ఆదివాసీలను సమాయత్తం చేయ నారంభించాడు. ఆదివాసీ యువకులను ఎంపిక చేసుకొని సాయుధ శిక్షణ ప్రారంభిం చాడు. తాను స్వయంగా విల్లును, తుపాకిని ఉపయోగించడం నేర్చుకున్నాడు. 1922 జనవరి నుండి ఆదివాసీలు వివిధ రూపాలలో తమ ధిక్కారాన్ని బ్రిటిష్ ప్రభుత్వానికి చూపించనారంభించారు. అలా మన్య తిరుగుబాటు మొదలైంది. అల్లూరి నాయకత్వ శిక్షణలో ఆగష్టు 22న 150 మంది ఆదివాసీ గెరిల్లాలు చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. ఇదే మన్య పోరాట తొలి ఘటనగా చరిత్రలో నిలిచిపోయింది. వెనువెంటనే కృష్ణదేవిపేట, రాజవొమ్మంగి, దేవిపట్నం పోలీస్ స్టేషన్లను ముట్టడించారు. ఈ పోరాట ఘటనల అనంతరం అన్నవరం పర్యటనకు వచ్చిన అల్లూరికి ప్రజలు జేజేలు పలికారు. మూడు సంవత్సరాల పాటు విశాఖ మన్యంలో ప్రారంభమైన పోరాటం గోదావరి మన్యం వరకూ పెద్దఎత్తున సాగింది. ఈ పోరాటాన్ని బ్రిటిష్ ప్రభుత్వం తీవ్ర దమనకాండతో అణచివేసింది. ఈ పోరాటం ఆనాడు అణచివేయబడినా పోరాట లక్ష్యాల సాధన కోసం ఆదివాసీలు అప్పటి నుండి ఈనాటి వరకూ అనేక ఉద్యమాలు సాగిస్తునే ఉన్నారు. నేటికీ పోడు పట్టాల కోసం ఉభయతెలుగ రాష్ట్రాల్లో గిరిజనులు పోరాడుతున్నా వారికి న్యాయం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఇప్పటికైనా అల్లూరుని స్ఫూర్తిగా తీసుకుని సమస్యలకు తెరదించాలి.

# మరో రెండురోజులు అకాల వర్షాలు

### అప్రమత్తం చేసిన వాతావరణశాఖ

**హైదరాబాద్:** తీవ్ర ఎండలకు అల్లాడిపోతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చు కున్నారు. ఇరు రాష్ట్రాల్లో దట్టమైన మబ్బులు, ఈదురు గాలులతో వాతావరణం చల్లబడింది. ఈ నేపథ్యంలో తెలంగాణ జిల్లాలకు భారత వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీచేసింది. వరుసగా రెండ్రోజులు వేర్వేరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పోలీసుశాఖ కూడా అప్రమత్తమైంది. పిడుగులు పడే ప్రమాదం ఉండడంతో ఎవరూ చెట్ల కింద కు వెళ్లవద్దని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను తాగవద్దని హెచ్చరించింది. అలాగే, శిథిలావస్థలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలని, అత్యవసరమైతే 100కి డయల్ చేయాలని కోరింది. ఇకపోతే హైదరాబాద్‌లో భారీ వర్షం, ఈదురు గాలులతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చాలా చోట్ల ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు ఏర్పడడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి నుంచే జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సిటీ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ ఎస్.ఏ.ఎం రిజ్వి, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. భారీ వర్షాలు, ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన చేయూతను అందించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదా రులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

# సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలి

**ప్రచారం కోసం మిగిలిన సమయం ఎంతో కీలకం. కొలను హనుమంత రెడ్డి.**





**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పని చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ న్యూ సిటీ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో బూత్ స్థాయి ఇన్చార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్, తమిళనాడు ఎంపీ జోతి మణి, నియోజకవర్గ అబ్జర్వర్ బండ్రు శోభారాణి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపతి రెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న నాలుగు రోజులు ఏంతో కీలకం అని బూత్ స్థాయిలో ప్రతి ఓటరును కలిసి చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించేలా చూడాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ అబ్జర్వర్ తమిళనాడు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ గెలుపు కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమని ఈ గెలుపును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దామని అందుకు ప్రతి నేత కార్యకర్తలతో సమన్వ యపరచుకుంటూ ఓటర్లను కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసేలా చైతన్య పరచాలని వివరించారు.

ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు, గుంజ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, జహంగీర్ భాయ్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, మైనారిటీ నాయకులు, బూత్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు...కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**మల్కాజిగిరి, మే 8(నినాదం న్యూస్):** వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేం దర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా బుధవారం నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కే చెన్నారెడ్డి ఆధ్వ ర్యంలో కే చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ డివిజన్ డిఫెన్స్ కాలనీలోని వాటర్ ట్యాంక్ ఏరియాలో గడపగడపకు తిరుగుతూ, కరపత్రాల పంపిణీ చేస్తూ, విస్తృత ప్రచారంను నిర్వహించారు. ఇంచార్జికి చెన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజల వివరిస్తూ, వచ్చే పార్లమెంట్ ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి, సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మురళి బాబు, రాజేష్, ప్రవీణ్, జాన్సన్, చంద్రమౌళి, చాకో, కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన వారికి స్పీకర్ శుభాకాంక్షలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 8 నినాదం న్యూస్:** బుధవారం వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మర్పల్లి మండలం సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్ ఆధ్వర్యంలో కల్కోడ గ్రామం సొసైటీ డైరెక్టర్ జగదీష్ అనుచరులు, దమస్తాపూర్ బిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్లు కృష్ణారెడ్డి,పురుషోత్తం రెడ్డి పెంటయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖలీల్, బిల్కల్ గ్రామ వార్డు మెంబర్ మధు, కటిస్టెంట్ సర్పంచ్ అభ్యర్థి ప్రమోద్, బిఆర్ఎస్ మాజీ విలేజ్ ప్రెసిడెంట్ శంకర్, యూత్ ప్రెసిడెంట్ రామ కృష్ణలు వారితోపాటు 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారు శుభాకాంక్షలు తెలిపారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం





**కొల్చారం మే 8( నినాదం న్యూస్):** కొల్చారం మండలం కిష్టాపూర్ పోతంశెట్టిపల్లి అప్పాజీపల్లి గ్రామాలలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులవారి మల్లేశం గౌడ్ ఆధ్వ ర్యంలో ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలుముల సుహా సిని రెడ్డి అక్క ఆధ్వర్యంలో ఉపాధి హామీలో పనిచేస్తున్న గ్రామ ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నీలం మధు ముదిరాజుని గెలిపించాలని కోరడం జరిగింది ఈ సందర్భంలో మంచి స్పందన లభించడం జరిగింది ప్రజలందరూ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు ఏ విధంగా అట్టి విషయంలో పూర్తి వివరాలు తెలియజేయడం జరిగింది కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ . ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ . మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సావిత్రి రెడ్డి నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హంసి బాయ్ కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం యాదవ్. పోదంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు. అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్. అంసన్పల్లి మాజీ సర్పంచ్. వరిగుంతం మాజీ సర్పంచ్ శ్రీకాంత్. రంగంపేట పిఎసిఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి పైతర మాజీ ఎంపీటీసీ చంద్ర శేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫహస్ నాగరాజ్. కమ్మరి భాస్కర్ గడ్డమీది రాములు గడ మీద శ్రీను గడ్డమీద మహేష్. ధనరాజ్ గోపాల్ గడ్డమీది రాములు చాకలి నాగరాజు. ఇందూరు శీను కోళ్ల సత్యం అక్కెం శ్యామ్. గౌవుకాని పోచయ్య దూదేకుల బాబు మరియు కిష్టాపూర్ పొత్తంశెట్టిపల్లి అప్పజిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పార్టీ ప్రతినిధులు సహకరించాలి

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి.**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 8 (నినాదం న్యూస్):** బుధవారం వికారాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎంల గిడ్డంగిలో గల వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నియోజకవర్గాల వారీగా కేటాయించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ నియోజకవర్గాల అవసరాల నిమిత్తం వికారాబాద్ కు 12 బి.యులు, 14 సి.యులు, 6 వివి ప్యాట్ లు కేటాయించగా, పరిగి నియోజకవర్గానికి 13 బి.యులు, 20 సి.యులు,14 వివి ప్యాట్‌లు, తాండూరుకు 12 బి.యులు, 19సి.యులు,8వివి ప్యాట్‌లు కేటాయించడం కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గానికి 07 బి.యులు, 11 సి.యులు, 3 వివి ప్యాట్‌ల చొప్పున కేటాయించి ఆయా నియోజకవర్గాలకు సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల కేటాయింపు కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఈవీఎంల నోడల్ అధికారి సుగుణ భాయ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ నరసింహారెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌దే..





**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**మల్కాజిగిరి, మే 8(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించిన కేసీఆర్ దేనని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలోని బంజారా ఫంక్షన్ హాల్ లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లు పాల్గొన్నారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలందరూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ముస్లింలను ఓట్ల కోసం వాడుకున్నారని బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ముస్లిం మైనార్టీ సోదరులకు అండగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ లు మేకల సునీత రాము యాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య,రాము యాదవ్, ఉపేందర్ రెడ్డి, జేపీసీ వెంకన్న, అమీనుద్దీన్, ఉస్మాన్, జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, ఇబ్రహీం, ఉస్మాన్, ఖలీల్ భాయ్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మోసిన్, ఆతిక్ పాషా, ఆరిఫ్, రహమత్, చాంద్ పాషా, జావేద్, డైమండ్ షేక్, ముస్లిం సోదరులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించడం ప్రస్తుతం కార్మికవర్గ తక్షణ కర్తవ్యం

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు**




**మల్కాజిగిరి, మే 8(నినాదం న్యూస్):** చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 138వ మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు కు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాముల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రితం కార్మికుల ప్రాణ త్యాగాలు చేసే సాధించుకున్న పనిగంటల దినం మేడే అన్నారు. ఇది 1917లో రష్యాలో కార్మిక వర్గ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పడింది. ఆతర్వాత ప్రపంచంలో అనేక దేశాలు మేడేను అమలు చేశారు ఆ తర్వాత తప్పని పరిస్థితు లలో అన్ని పెట్టుబడిదారీ దేశాలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్ట డం జరిగిందన్నారు. 1991వ సంవత్సరం తర్వాత ప్రారంభించిన నూతన సరళీకరణ ఆర్థిక విధానాల పీవీ నరసింహారావు ప్రభు త్వం ప్రవేశ పెట్టడం వలన పెట్టుబడిదారీ వర్గానికి లాభాలు చేకూర్చేందుకు అనేక సంస్కరణలు చేపట్టినారు. వీటివలన కార్మికులు అనేక ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చడానికి 44 కార్మిక చట్టాలను కుదిరించి నాలుగు కోడ్ లుగా మార్చడం జరిగిందని, దీనివలన కార్మికులకు ఉద్యోగ భద్రత కార్మిక హక్కుల ప్రమాదంలో పడి నవి, యూనియన్ ఏర్పాటు చేసుకొని హక్కును కోల్పోవడం, భేరసారాల హక్కును కోల్పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. యూనియన్ లేని పారిశ్రామిక ప్రాంతం అనే పేరుతో మార్పులు చేసి కార్మికులను దోచుకునే ప్రయత్నం జరుగుతుందని, ఇప్పటికే నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్లను అనేక రకాలు మార్పులు చేసి సిద్ధం చేసి ఉంచిందన్నారు. ఈసారి మళ్లీ అధికారంలోనికి బిజెపి ప్రభుత్వం వస్తే వాటిని అమలు చేసే దానికి సిద్ధంగా ఉన్నదని అందుకే కార్మిక వర్గము ఆలోచించి కార్మిక వ్యతిరేకిగా ఉన్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్మికులను యువకులను రైతులను అందరికీ ద్రోహం చేసిన పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం అనంతరం మేడే ఆటల పోటీలలో విజయం సాధించిన క్రీడా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో చిన్మయాస్ ఛైర్మెన్ రోషి రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె. చంద్రశేఖర్ చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బివి సత్యనారాయణ, జి. శ్రీనివాసులు, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు, నాయకులు జె.వెంక టేష్, పి.శ్రీనివాస్, టి.నరసింహ, ఆదాం, పాషా, సంతోష్, గణేష్, ఆర్. శ్రీనివాస్, ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ రోడ్ షోకు తరలిన బిఆర్ఎస్ నాయకులు



**కొల్చారం మే 8( నినాదం న్యూస్):** నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రోడ్ షోకు బుధవారం కొల్చారం బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్త ఆధ్వర్యంలో ఎనగండ్ల, తుక్కాపూర్, పైతర, కోనాపూర్, రంగంపేట, సంగాయపేట, వరిగుంతం, కొల్చారం, పోతంశెట్టిపల్లి గ్రామాల నుండి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపిటిసి మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, ఆయా గ్రామాలు నాయకులు కే రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్, దుర్గా ప్రసాద్ గౌడ్, ఎండుగుల కృష్ణ, దొడ్ల ఆంజనేయులు, అరిగే రమేష్, రాజా గౌడ్, నరేందర్ రెడ్డి, బాగా రెడ్డి, కొమ్ముల యాద గౌడ్, చిట్యాల యాదయ్య, ఆరే రవీందర్, రవితేజ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ మాట్లాడుతూ మాజీ కలెక్టర్, విద్యావేత్త అయిన బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎండుగుల కృష్ణ, మాజీ సర్పంచ్ కే రాజా గౌడ్, సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం



**ఆళ్లపల్లి మే 8 నినాదం న్యూస్):** మహబూబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా బుధవారం ఆళ్లపల్లి మండల పరిధిలోని అనంతోగు,మర్కోడు గ్రామంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, జడ్పిటిసి కొమరం హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు , ప్రధాన కార్యదర్శి ఎస్.కె బాబా, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వేమూరి సత్యం, కొంపెల్లి సాంబయ్య, నడిమిగూడెం మాజీ సర్పంచ్ నరసింహారావు, చిట్టిమల్ల బాబు, జగన్, ముసలయ్య, కీసరి రమేష్, సమ్మయ్య, వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన కొలను హనుమంత రెడ్డి కోనా శ్రీశైలం గౌడ్,.**





**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహదేవపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో సుమారు 25 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలను హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కున శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారినీ హృదయ పూర్వకంగా స్వాగతిస్తూ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తామంతా సమన్వయంతో పనిచేసి కార్యం సాధిస్తామని నూత నంగా కాంగ్రెస్‌లో చేరిన నేతలు హామీ ఇచ్చారు. కులం హనుమంత రెడ్డి కూనా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం అభ్యర్థుల గెలుపు కోసం పని చసే ప్రతి కార్యకర్త నాయకుడికి సముచిత స్థానం లభిస్తుందని తామంతా పార్టీలో పని చేసే ప్రతి నాయ కుడి కార్యకర్తకు అండగా ఉంతామని వివరించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్‌రావు, యాదగిరి, మహేశ్వర్ రెడ్డి, రాజు రెడ్డి, పాల్ సుగంధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,కోదండరాములు సిద్ధార్ నాయుడు, హృదయ రంజాన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, దేవేందర్ రెడ్డి, కిష్టారెడ్డి, ప్రసాద్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, తదితరులు మహాదేవపురం కాలనీవాసులు చేరారు.

# రిటర్నింగ్ వాల్ కూలి ఏడుగురు కార్మికులు మృతి

**మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని పరామర్శించిన పట్నం సునీత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు.**








**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్):** మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి రేణుక ఎల్లమ్మకాలనీలో నిర్మాణంలో ఉన్న భవనం రిటర్నింగ్ వాల్(అడ్డ గోడ) కూలి పక్కనే ఉన్న కార్మికులు నివసిస్తున్న రేకుల షెడ్స్ పై పడి 7గురు కార్మికులు మృతి చెందారు. కార్మికులు చెందిన విషయం తెలుసుకుని దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమత్ రెడ్డి,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. మరణించిన వారి కుటుంబ సభ్యులను, గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. మృతులు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని,అన్ని విధాలుగా తమ సహాయసహకారాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఇలాంటి దురదృష్టకరమైన సంఘటన జరగడం చాలా బాధాకరమని,ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రాబోయే వర్షాకాలం దృష్ట్యా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిర,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు వెంకటేష్, శ్రీనివాసరావు, యువ నాయకులు కోలన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పోలీస్ అధికారులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల నందు ఆధ్వర్యంలో బిజెపిలోకి చేరికలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 8 నినాదం న్యూస్:** వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవ రెడ్డి సమక్షం లో ధారూర్ మండల పరిధిలోని హరిదాసుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ధారూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, ఉప సర్పంచ్ భీమయ్య, వార్డు మెంబర్ చంద్రయ్య, నాయకులు ధర్మేందర్, అనిల్, చందు, అరుణ్, అరుణ్ టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. ఈ కార్యక్ర ́మంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్, ముఖ్య నాయకులు శివరాజ్, అధికార ప్రతినిధి రాజేందర్, సుదర్శన్ రెడ్డి, ఉపాధ్య క్షులు వివేకానంద రెడ్డి, భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- టీబీజీకే 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక
- కాంగ్రెస్‌లో చేరేందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉత్సాహం?






**మణుగూరు మే 8( నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల ముందే బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ కలిగింది. మణుగూరు సింగరేణి కాలరీస్ సంబంధించిన టీబీజీకే నాయకుల పూకంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో 40 మంది కార్యకర్తలు క్రింది స్థాయి నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఖమ్మం లో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మంత్రి పొంగిలేటి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. దీంతో మణుగూరు మండలంలో బి.ఆర్.ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. సింగరేణి సంస్థలో టీబీజీకే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అనేది లేకుండా పోయింది దీంతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డ బిఆర్ఎస్ పార్టీ కంగుదిన్నది. గతంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో టీబీజీకేను అప్పటి రాష్ట్ర ప్రభుత్వము ముందు చూపుతో యూనియన్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చేరికతో సింగరేణి సంస్థలో టీబీజీకే అనే సంఘం లేకుండా పోయింది.

దీంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. ఒకప్పుడు టీబీ జీకే యూనియన్ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వానికి అనుబంధంగా రికగ్నైజేడ్ యూనియ న్‌గా ఉండిపోయింది. అనుకోని రీతిలో జరిగిన ఈ చేరికలు రేపు జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో భారీ నష్టం సంభవించే ప్రమాదం ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. సింగరేణి కాలరీస్‌లో అనుబంధ సంస్థగా ఉన్న ఏఐటి యుసి కాంగ్రెస్ రెండు ఐక్యత భావం ప్రకటిం చడంతో, సింగరేణి సమస్యలు ఈ రెండు యూనియన్లు ఐక్యంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. కాగా పినపాక మండలం నుంచి ఏడుల్ల బయ్యారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మరో 40 మంది కార్యకర్తలు నాయకులు పినపాక మండల వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చేరిన వారికి మంత్రి పొంగిలేటి సాదరంగా ఆహ్వానించి కండువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి మేరకు అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వర్షానికి తడిసిన ధాన్యాలను కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే విన్నవించగా. వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పినపాక నియోజక వర్గంలో ఏడు మండలాలలో ఈ రెండు మూడు రోజుల్లో కొన్ని వందల మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# రెచ్చిపోతున్న దొంగలు...

- గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణంలో ఉన్న ఇళ్లలోకి దూరి కరెంట్ వైర్ల చోరీ..
- లక్షల్లో నష్టం.. ఆందోళనలో ఇంటి నిర్మాణ యజమానులు
- పోలీసులకు ఫిర్యాదు



**ఖమ్మం ప్రతినిధి మే 8 (నినాదం న్యూస్):** ఖమ్మం: ఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతండ పరిసర ప్రాంతాల్లో దొంగలు రెచ్చిపోతున్నారు. ఎవరూ లేని సమయాన్ని చూసి, నిర్మాణంలో ఉన్న ఇళ్లల్లోకి దూరి, ఇంటికి అమర్చిన విలువైన విద్యుత్ వైర్లను దొంగలిస్తున్నారు. దీంతోపాటు విలువైన సామాగ్రిని వెళ్తున్నారు. అంత మాత్రమే కాకుండా అక్కడే కూర్చుని, మద్యం సేవించి ఖాళీ సీసాలను పగలగొడుతున్నారు. గత రెండు రోజులుగా సాయంత్రం పూట వాతావరణం చల్లగా ఉండటం, ఇంటి నిర్మాణ పనులు సాగకపోవడంతో యజమానులు అక్కడికి వెళ్లడం లేదు. దీన్ని ఆసరాగా తీసుకుంటున్న కొందరు దుండ గులు ఆయా ఇళ్లల్లోకి దూరి నానా రభస చేస్తున్నారు. అంత మాత్రమే కాకుండా అక్కడే మద్యం సేవించి, ఖాళీ సీసాలను పగలగొట్టి, చిందరవందరగా పడేస్తున్నారు. అక్కడితో ఆగకుం డా ఇళ్లకు అమర్చిన విలువైన విద్యుత్ సామాగ్రి, వైర్లను దొంగిలిస్తున్న. మంగళవారం రాత్రి పెద్ద తండా పరిధిలోని అభయ టౌన్షిప్ లో బానోత్ సుమన్ నాయక్ నిర్మిస్తున్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ వైర్లను దొంగలించారు. ఈవిషయంపై బాధితుడు సుమన్ నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం తాను నిర్మాణంలో ఉన్న ఇంటి వద్దకు వెళ్లి వస్తూ ఉండే వాడినని, మంగళవారం సాయంత్రం గాలి దుమారం రావడంతో అక్కడికి వెళ్లలేదని, దీన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు నిర్మాణంలో ఉన్న తన ఇంటిలోకి దూరి విలువైన విద్యుత్ వైర్లను దొంగిలించికెళ్లారని తెలిపారు. దుండగులను గుర్తించి తనకు న్యాయం చేయాలని కోరారు.

## జడ్జి రాజగోపాల్ కలెక్టర్ శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి మే 8 (నినాదం న్యూస్):** ఖమ్మం జి. రాజగోపాల్ ని బుధవారం జిల్లా కోర్టులో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లు.

# ఓటర్లను ప్రలోభ పెట్టే రవాణాను అరికట్టాలి

-చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు..-అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచన.





**ఇల్లందు,మే8(నినాదం న్యూస్):** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులను బుధవారం ఇల్లందులో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ తనిఖీ చేశారు. బొమ్మనపల్లి క్రాస్‌రోడ్డు, ఇల్లందు లలితాపురం చెక్‌పోస్ట్‌లను తనిఖీచేసి సింగరేణి ఎయిడెడ్‌హైస్కూల్ నందు స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పా ట్లను పరిశీలించారు. చెక్ పోస్టుల వద్ద పనిచేసే అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికా రులు భాధ్యతగా వ్యవహారించాలన్నారు. అనంతరం ఇల్లందు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని,పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలింగ్‌స్టేషన్లు,రూట్ మ్యాప్‌లవివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజలందరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు వెల్లడించారు. ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,సీఐ కరుణాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై సందీప్, సిబ్బంది పాల్గోన్నారు.

# ఆర్కేపిలో మారనున్న సమీకరణలు

- సమ్మన్న చేరికతో కాంగ్రెస్‌లో జోష్
- చక్రం తిప్పిన కీలక నాయకుడు
- కుల సంఘాల మద్దతు కాంగ్రెస్‌కే



**రామకృష్ణాపూర్, మే 8, (నినాదం న్యూస్):** సీనియర్ రాజకీయ నాయకుడు, పలు సంఘాల కీలక బాధ్యుడు గాండ్ల సమ్మయ్య నేడు కాంగ్రెస్ లో చేరనున్నారు. ఇప్పటివరకు ప్రత్యక్షంగా ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ పట్టణంలో ఆయనకున్న ఇమేజ్ వేరు. చాలా కుల సంఘాలకు ఆయన గౌరవ అధ్యక్షుడు. ఇక మంగళవారం మధ్యాహ్నం ఆయన బిఆర్ఎస్‌కు రాజీనామా చేయడంతోనే ఇక్కడ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య సమీకరణలు మారిపోయాయని పలువురు అంటున్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలో ఓటు బ్యాంకు గణనీయంగా కాంగ్రెస్ వైపు మరలుతుందని వారు అంటున్నారు. కాగా ఎమ్మెల్యే ఎన్నికల ముందు నుండి వెంకటస్వామికి అత్యంత సన్నిహితంగా మెదులుతున్న ఓ నాయకుడు సమ్మయ్య చేరిక విషయంలో కూడా చక్రం తిప్పినట్టుగా తెలుస్తున్నది. ఇదే నాయకుడు క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అవిశ్వాస తీర్మాణ సందర్భంగా కూడా కీలకంగా వ్యవహరించినట్లు వార్తలు వచ్చాయి. ఇక పట్టణంలోని పలు సంఘాల నాయకులు బుధవారం అంతా గాండ్ల సమ్మయ్య ను కలిసి తమ మద్దతు ప్రకటించారు. తమ మంచి కోసం, తమకు న్యాయం చేయడం కోసం సమ్మయ్య కాంగ్రెస్ లో చేరుతున్నాడు కాబట్టి, తామంతా కూడా కాంగ్రెస్ కే మద్దతు పలుకుతున్నట్లు వారు స్పష్టం చేశారు. దీంతో బిఆర్ఎస్ క్యాతనపల్లి లో కాస్త గడ్డు పరిస్థితి ఎదుర్కోనున్నట్లు రాజకీయ వర్గాల అంచనా. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నాయకులు ఎవరూ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇక మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్, ప్రస్తుత బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ ఎలా స్పందిస్తారోనని పట్టణంలో చర్చ జరుగుతోంది.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి చేయూతనిద్దాం

- మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటలని గెలిపిద్దాం
- మార్నింగ్ వాకర్స్‌తో కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి.



**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీ పాలన సాగిస్తున్న భారతీయ జనతా పార్టీకి చేయూతనిచ్చి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం అని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ పార్కులో వాకర్స్ తో కలిసి ఆయన నడకను సాగించారు. అనంతరం పార్కులో నడక సాగిస్తూ ఆరోగ్యం కోసం చేపట్టిన వివిధ కార్యకలాపాలలో ఆయన పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్స్ తో కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా, సేవకుడే నాయకుడిగా సేవలందించి అపార పరిపాలన జ్ఞానం పొందిన బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించుకొనుటకు ఓటర్లందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. సేవకుడే నాయకుడైతేనే పాలన సవ్యంగా సాగుతుందని ఆ ప్రాంత అభివృద్ధికి కావలసిన నిధులు సమకూర్చి సమగ్రాభివృద్ధి సాధించుటకు వీలు కలుగుతుందని వాపోయారు. కార్పొరేటర్ రావుల సూచనల మేరకు మార్నింగ్ వాకర్స్ స్పందిస్తూ మల్కాజ్గిరి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం తామంతా సహకరిస్తామని భరోసా ఇచ్చినట్లు రావుల శేషగిరి ప్రకటనలో వివరించారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**కండువాలు కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**



**ఖమ్మం ప్రతినిధి మే 8 (నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్‌లో 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆమోదం తో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 40 డివిజన్ బి.ఆర్.ఎస్ మైనారిటీ మరియు బిసి సెల్ అధ్యక్షులు షేక్ యాసీన్, పగిళ్ల గోపి, జహంగీర్, అయ్యాజ్ . ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ గడ్డి కొప్పుల ఆనందరావు, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ అహాద్ , ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్బాస్, కాంగ్రెస్ సోషల్ మీడియా ఆర్గనైజర్ షేక్ అబ్దుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు .

# పిఠాపురం ఎన్నికల ప్రచారంలో ఖమ్మం జనసైనికులు




**పెనుబల్లి మే 8( నినాదం న్యూస్)** పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థి పవన్ కళ్యాణ్ గెలుపును కాంక్షిస్తూ...ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల జన సైనికులు ప్రచారంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు మే 13న జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది .ప్రధానంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఠాపురం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో లక్ష మంది పైగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే,ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల జన సైనికులు జిల్లేళ్ళ మహేష్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో గెలవాలని నియోజకవర్గ పరిధిలో చేబ్రోలు,కత్తిపూడి,పిఠాపురం,నాగులపల్లి,మల్లారం తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే వర్మ, తెలంగాణా జనసేన పార్టీ ఇన్చార్జి శంకర్ గౌడ్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల్లో జనసేన పార్టీ పై విశేష స్పందన కన్పిస్తుందని,మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో గెలువబోతురని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ యాకుబ్ పాషా, కంటే విజయ్ సాయి, గోదా చెన్నారావు, గరిడేపల్లి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఈటల ఓటమి ఖాయం


**కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, మే 8, (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ఓటమి ఖాయమని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లు డబ్బులు మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరం అన్నారు. ఓటర్లను అవమానించిన ఈటెల బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఓటర్లు విజ్ఞులు, మేధావులు అన్నారు. ఈటల, కెసిఆర్ ఒకటేనని పగలు కుస్తీ రాత్రి దోస్తీ అనే విధంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ దోచుకున్న కాళేశ్వరం అవినీతిలో ఈటలకు వాటా ఉందని విమర్శించారు. 20 సంవత్సరాలు హుజురాబాద్ లో రాజకీయం చేసిన వ్యక్తి ఇక్కడ స్థానికుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా సేవలందించారని, ఆమె పక్కా స్థానికరాలు అని చెప్పారు. 2001 నుండి 2021 వరకు కేసీఆర్ తో కలిసి పనిచేసి తెలంగాణ ధ్వంసం చేసిన దాంట్లో ఈటల పాత్ర ఉందని అన్నారు. 2021 లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. మంత్రిగా ఉండి మల్కాజిగిరి కి ఏమి చేశారని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇక్కడి ప్రజలను ఓట్ల అడిగే నైతిక హక్కు ఈటల రాజేందర్ కు లేదని అన్నారు. కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనుకేసుకుంటుంటే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండి చూస్తూ ఉన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. దొంగలకు సద్దులు మోసిన విషయం మరిచిపోయారా అన్నారు. హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే చూస్తూ ఊరుకో ఉన్నారు తప్ప కెసిఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా మోడీ, అమిత్ షా లకు ఫిర్యాదు చేశారా అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు రద్దు చేసే బిజెపి వైపు ఉంటారో, ఎస్సీ ఎస్టీ బీసీల వైపు ఉంటారో రాజేందర్ తెలుసుకోవాలని సూచించారు. అంగీ మార్చిన రంగు మార్చిన ఎన్ని వేషాలు వేసిన రాజేందర్ ను ప్రజలు నమ్మరని, తెలంగాణకు మోడీ ఇచ్చింది ఏమీ లేదని అన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో సునీత మహేందర్ రెడ్డి లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# గోడ కూలి చిన్నారి సహా ఏడుగురు మృతి

- మృతులంతా ఒడిస్సా ఛత్తీస్గడ్ వాసులుగా గుర్తింపు.
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న బాచుపల్లి పోలీసులు.

**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్) :** మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కొరియడంతో హైదరాబాద్ పరిసర ప్రాంతం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో విషాదం చోటు చేసుకున్నది. రాత్రివేళ కురిసిన భారీ వర్షం కారణంగా నిర్మాణంలో ఉన్న భవనం ప్రహరీ గోడ కూలి నాలుగేళ్ల చిన్నారి సహా ఏడుగురు వలస కూలీలు మృతి చెందారు. ఈ మేరకు బుధవారం పోలీసులు సమాచారం అందించారు బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మృతులు ఒడిశా,ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన వలస కూలీలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. మృతి చెందిన వారిలో ఒడిశాకు చెందిన తిరుపతి, శంకర్, రాజు, ఖుషి ఉన్నారని ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రామ్ యాదవ్, గీతా, నాలుగేళ్ల చిన్నారి హిమాన్షుగా గుర్తించినట్లు పోలీస్ దర్యాప్తులో తేలినట్లు వివరించారు. నిర్మాణంలో ఉన్న రిటన్నింగ్ వాల్ అక్కడ పని చేస్తున్నవారిపై పడడంతో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు గుర్తించారు. బుధవారం ఉదయం డిగ్గింగ్ మిషన్ సహాయంతో శిథిలాలను తొలగించి వారి మృతదేహాలను బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించి బిల్డర్, సెంట్రింగ్ కూలీల కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేశారు. బాచుపల్లి లో ప్రహరీ గోడ కూలి చిన్నారి సహా ఏడుగురు వలస కూలీలు దుర్మరణం పాలైన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# ఆరోగ్యవంతమైన జీవనశైలిని అనుసరిస్తే మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తవు

- మానసిక ఆరోగ్య సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 14416
- ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర

**ఆళ్లపల్లి మే 8 నినాదం న్యూస్):** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర మెంటల్ హెల్త్ ఎడ్యుకేషన్, మానసిక ఆరోగ్య సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 14416 ని సంప్రదించవచ్చని నినాదం ప్రతినిధితో బుధవారం పలు విషయాలను వెల్లడించారు. మానసిక కపరమైన లేక ప్రవర్తన పరమైన కలత రుగ్మత అన్నది సంస్కారపరమైన విశ్వాసాలు, పద్ధతులు, నమ్మకాలు, ఆదర్శాలకు విరుద్ధంగా ఉంటూ ఆలోచన ధోరణిలో, ప్రవృత్తిలో మానసిక వ్యవస్థలో లేక ప్రవర్తన సరళిలో సంభవించే గందరగోళ పరిస్థితి ద్వారా తెలుపబడుతుంది. చాలా సందర్భాలలో దీని లక్షణాలు మరియు దుఃఖం, మానసిక, వ్యక్తిగత విధులలో కలిగే దుస్థితి, అంతరాయం, అడ్డంకులతో కూడి మానసిక ఆరోగ్య సమస్యలు ఉంటాయి. పొగాకు, మద్యపానానికి బానిసై ఇతర ఆరోగ్య సమస్యలపై పడే కష్టాలపై ప్రజలకు పలు సలహా సూచనలు తెలియపరుస్తున్నారు

### పొగాకు వ్యసనం లక్షణాలు

పొగాకు పదార్థాలను ప్రతిరోజు ఉపయోగించడం, పరిమాణాన్ని అదుపు చేసుకోలేకపోవడం బీడీ, గుట్కా, సిగిరెట్లు, పొద్దున లెగిసిన గంటలోపే తీసుకోవడం, ఏ కారణం వల్లనైనా పొగాకు తీసుకోకపోతే చిరాకు, అసహనం పనిలో ఏకాగ్రత పెట్టలేకపోవడం మొదలగు లక్షణాలు ఉండవచ్చు.

**మద్యపానం వల్ల సంభవించే హానికర ప్రభావాలు.**

నోటిలో పొట్టలో క్యాన్సర్ ప్రమాదం శరీరం మత్తుకు బానిస అవుతుంది లివర్ అంతర్గత భాగాలు పనిచేయటం మానేస్తాయి లివర్ క్యాన్సర్ వ్యాధి ప్రభావం చూపుతుంది.

**మెదడు మీద పడే ప్రభావాలు**

దృష్టి సారించలేకపోవటం నిద్రించడంలో ఇబ్బంది పడడం, మానసిక స్థితిలో మార్పులు ఆత్మహత్య ఆలోచనలకు బ్రాంతులు, భ్రమలు.

**కుటుంబం మీద ఉండే ప్రభావాలు**


కుటుంబం సభ్యులలో గొడవలు ఆర్థిక నష్టాలు ఉద్యోగం కోల్పోవడం తదితర సమస్యలపై కుటుంబం మీద పడే ప్రభావాలు చూపుతున్నాయి.

**ఫేనిక్ ఏటాకు లక్షణాలు**

చనిపోతామని భయం, ఊపిరి ఆగిపోయినట్లు, కళ్ళు తిరిగినట్లు అనిపించడం. గుండె కొట్టుకునే వేగం పెరగటం.

**డిప్రెషన్ లక్షణాలు**

డిప్రెషన్ అనేది చికిత్స చేయబడే ఒక సాధారణ మానసిక అనారోగ్యం ఇది మీ ఆకలి ఆలోచన తీరు పనిచేసే విధానం మీద ప్రభావం చూపుతుంది, ఏకాగ్రత పెట్టలేకపోవడం, ముభావంగా



అనిపించడం ఇదివరకు ఆనందించిన కార్యకలాపాల మీద ఇప్పుడు ఇష్ట పోవటం. ఊరికనే అలిసిపోవచ్చు. మెంటల్ ఎవర్నెస్ చాలా ఇంపార్టెంట్ ప్రతి నలుగురిలో ఒకరికి మానసిక సంబంధిం చిన వ్యాధులకుగురి కావడం తరచుగా శారీరక వ్యాధులు కాకుం డా మానసిక వ్యాధులు ప్రతి వందమందిలో ఒకరు చనిపోవడా నికి దూరమవుతారని చనిపోతాడని ఆలోచన గుర్తించలేకపోవడం వల్ల వాళ్లందరూ క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోని తొందరగా చనిపోతుంటారు ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుంది సంప్రదించవచ్చు. టెన్త్ ఇంటర్ రిజల్ట్ ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు మానసిక ధైర్యం ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు.

**ఆత్మహత్య యొక్క హెచ్చరిక సంకేతాలు**

చనిపోవడం గురించి ఆలోచిస్తూ ఉండడం ఎలా చనిపోవాలి అనే సన్నాహాలు చేసుకోవడం జీవితం మీద ఆశ లేనట్లు ఎప్పుడు దిగులుగా ఉండడం. మండల ప్రజలకు, యువతకు ఎవరికైనా మద్యానికి బానిసై మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంను సంప్రదించవచ్చని లేకపోతే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కాల్ చేయవచ్చని మానసిక ఆరోగ్య సమస్యలపై వారికి వివరించవచ్చని మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర విజ్ఞప్తి చేశారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# మతోన్మాద పార్టీని ఓడించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

**కోదాడ, మే 8 (నినాదం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి సిపిఎం బలపరిచిన నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని అధిక మెజార్టీతోగెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలో రావి పహాడ్ గ్రామంలో నిర్వహించిన సిపిఎంమోతె పార్టీ మండల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బిజెపి 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ప్రశ్నించే గొంతులపైఅక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినమోడీప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు.నల్లధనం తెచ్చి ప్రతి ఎకౌంట్ లో 12 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పినేటికీ చేయలేదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం నిర్వీర్యం చేస్తూ అక్రమంగా అప్పనంగా అంబానీ,అదాని లకు కట్టబెడుతుందని ఆరోపించారు. పేద ప్రజలపై నిత్యవస వస్తువుల భారం మోపిందన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక



వర్గానికి తీరని నష్టం చేకూర్చిందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రైతాంగం ఏడాది పాటు పోరాటం చేసి సాధించుకున్న డిమాండ్లను నేటికీ పరిష్కారం చేయలేదు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కార్పొరేట్ శక్తులకు అమ్మింది అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు పదేపదే చెబుతున్నారని రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని తీసుకొస్తామని చెప్పడం ఎంతవరకు సబబు అన్నారు.అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్న శానంపూడి సైదిరెడ్డి ఓడించాలని పిలుపునిచ్చారు . అనంతరం రావి పహాడ్ గ్రామంలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు.

**సిపిఎంలో చేరిక....**

మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన కత్తుల వీరస్వామి తో పాటు పలు కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు సమక్షంలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాలలో చేరారు. వారికి ఆయన ఎర్రజెండా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు,కిన్నెర పోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, సోమ గాని మల్లయ్య,వ్యవసాయ కార్మిక సంఘంమండల నాయకురాలుజంపాల స్వరాజ్యం, నాయకులు ఎలిగే వెంక రెడ్డి, దోస పాటి శ్రీను, ఎర్రబోయిన మల్సూర్, గుగులోతు కృష్ణ, బాపనపల్లి నాగయ్య, కత్తుల వీరస్వామి,బి. వెంకటేశ్వర్లు,కోడిలింగయ్య, ములకలపల్లి మల్సూర్, చాట్ల ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకే అవగాహన కార్యక్రమాలు

- జడ్పీ సీఈవో విజయలక్ష్మి




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచి ప్రజలలో ఓటు హక్కు పై అవగాహన కల్పించడానికి ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని స్వీప్ నోడల్ అధికారి, జెడ్పి సీఈవో విజయలక్ష్మి అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డికాలని, ఎల్.బి నగర్, బానోత్ వాడలలో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటరు అవగాహన, కళాజాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగానే ఓటర్లు నుండి మేము తప్పని సరిగా మా ఓటు హక్కు వినియోగించుకుంటాం అని ఓటర్లు నుండి సంతకాలు సేకరణ చేపడుతున్నామని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ద్వారా విస్తృతంగా ఆట, పాటలు కళారూపాలు ద్వారా, కళా ప్రదర్శనలు నిర్వహిస్తూ ఓటు యొక్క ప్రాధాన్యతను ప్రజలకు తెలియ చేస్తున్నా మని ఓటు హక్కు ప్రతి పౌరుని హక్కు అని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓనపాకల కుమార్, చిలుముల మధుబాబు, ఆత్మకూరు మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, పులి రాధిక, కాస స్వాతి, గడ్డం నాగమణి, జాడి సుమలత, సెగ్గం శిరీష చీకట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధుపై దొంగ నాటకాలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
రైతుబంధుపై సీఎం రేవంత్ రెడ్డి దొంగ నాటకాలు ఆడుతున్నారని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం సూర్యాపేట ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుబంధుని జమ చేసినట్లే చేసి మళ్లీ ఆగేలా చేశారని విమర్శించారు. మరో పది రోజులలో ప్రారంభం కానున్న ఖరీఫ్ రైతు భరోసా పై రేవంత్ ప్రమాణం చేసి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు ఇచ్చే ఉద్దేశం లేకనే కుంటి సాకులు చెప్పి రైతుబంధు ఆపారని దుయ్యబట్టారు. రైతుబంధును టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు ఆపలేదని రేవంత్ వ్యవహారం చూస్తుంటే రైతుబంధు తో పాటు అనేక సంక్షేమ పథకాలు కొనసాగేలా కనిపించడం లేదని అన్నారు. రైతులకు ఇదే చివరి రైతుబంధు లా కనబడుతుందని విమర్శించారు . రాష్ట్రంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇంటింటి ప్రచారంతో దూసుకెళ్తున్న కాంగ్రెస్...

- ఎంపీ అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రజలకు అభ్యర్థన
- జనంలోకి కాంగ్రెస్ మండల నాయకులు

**కోదాడ, మే 8 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ దూసుకెళు ంది. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చనుపల్లి ,పాలవరం ,పాలవరం తండా, కిష్టాపురం గ్రామాలలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన నాలుగు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అమలు చేయనున్న పథకాల యొక్క తీరును ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న నాయకులందరూ ఏకతాటిపై రావడం ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండాలు కరపత్రాల పంపిణీతో సందడి వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు ఖాయమని, భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో సిపిఎం పార్టీ



శ్రేణులు కూడా పాల్గొని రఘువీర్ రెడ్డిని గెలిపించాలంటూ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు.. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి ఉమా శ్రీనివాసరెడ్డి , మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ ,సిపిఎం మండల కార్యదర్శి సూర్యనారాయణ, కాంగ్రెస్ మండల నాయకులు దేగ కొండయ్య ,ఈదుల కృష్ణయ్య , వెంపటి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, జ్ఞానేందర్ రెడ్డి, రామకోటయ్య , ముస్కు మధుసూదన్ రెడ్డి, కుమ్మరి గురవయ్య , హాటియ నాయక్ , మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22వ వార్డులో కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ ఎలుగూరి అలివేలు చంటిబాబు ఆధ్వర్యంలో 22 వార్డులో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. కుందూరు రఘువీరా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెపురి సైదులు, మోర వెంకన్న ,సత్యనారాయణ తోట శంకర్ ఇతరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**చౌటుప్పల్, మే 8 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 30.31.34.35.37.38 బూతులలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ విచ్చేసి ప్రచారంలో పాల్గొన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని, మోదీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రతి ఒక్క ఓటర్ కు వివరించడం జరిగినది.మోదీ దేశంలో ఉన్న నిరుపేదల కొరకు ఉచితంగా మరో ఐదు సంవత్సరములు రేషన్ బియ్యం అందించడం జరుగుచున్నది అలాగే ముస్లిం మహిళల కొరకు త్రిబుల్ తలాక్ తీసుకురావడం జరిగింది.చేతివృత్తులు చేసుకునే నిరుపేదల కొరకు విశ్వకర్మ యోజన పథకంతో ఆర్థిక రుణం అందించడం జరుగుచున్నది అని తెలియజేశారు దేశం సస్యశ్యామలంగా ఉండాలంటే మోదీ మరోసారి ప్రధాని కావాలి. అలాగే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అత్యంత మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరు కమలం పువ్వు పై ఓటు వేయాలని కోరనైనది ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ జిల్లా కార్యదర్శి తుల జంగయ్య గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు ఉడుగు



వెంకటేశం గౌడ్ ఆలే చిరంజీవి దాసోజు బిక్షమాచారి ఉబ్బు బుచ్చయ్య వనం ధనుంజయ కాసుల వెంకటేశం గౌడ్ కట్ట కృష్ణ గోశిక పురుషోత్తం గోషిక నీరజ భవనాలు ముత్యాల భూపాల్ రెడ్డి బడుగు కృష్ణ గోశిక ధనుంజయ సంపత్ గౌడ్ గోశిక భవనా రుషి గంట నవీన్ గజం ఆనంద్ పాశం భరత్ పాలెం అశోక్ ఉడుగు శ్రీశైలం పోలోజు భాస్కరాచారి పోలోజు రామాచారి రాజపేట అశోక్ గౌడ్ జిల్లా నారాయణ నోముల రఘునాథ్ గోశిక నరహరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగొండ ఎంపీ సీటు బీఆర్ఎస్‌దే..

**కోదాడ, మే 8 (నినాదం న్యూస్)**
బిఆర్ఎస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తురక కాశ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ యాకోబ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల హామీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా



విఫలమైందన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ తాగునీరు రైతు రుణమాఫీ 500 బోనస్ తదితర హామీలను అమలుపరచడంలో విఫలమైన కాంగ్రెస్కు ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధ చెప్పాలని కోరారు. మతోన్మాద బిజెపిని నమ్మవద్దని, బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం పెను ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.

## కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**పరకాల, మే 8 (నినాదం న్యూస్)**
పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పట్టణ కేంద్రంలోని 42వ బూత్ లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై ఇంటింటికీ తిరుగుతూ బొట్టు పెడుతూ ఈవీఎం ప్యాడ్ ప్రదర్శిస్తూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నల్లెల జ్యోతి అనిల్ కుమార్. బూత్ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ మెంబర్స్, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ లోక్ సభ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ సూర్యాపేట పట్టణం లోని 41, 17 వార్డులలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాలని తెలిపారు. మతపరమైన రాజకీయాలను దేశ ప్రజలు తరిమికొట్టాలని



అన్నారు. టిఆర్ఎస్ పార్టీ చల్లని నోటు లాంటిదని దానికి గతమే తప్ప భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాడని గుర్తు చేశారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాయకులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షఫీ ఉల్లా ,వెలుగు వెంకన్న, జ్యోతుల కరుణాకర్, భైరబోయిన శ్రీనివాస్, బొజ్జ మల్లయ్య, ఇరుగు కృష్ణ, షేక్ సయ్యద్ ,దాసరి శ్రీనివాస్, పసుపులేటి రవి, మల్సూర్, రాజు, లలిత ,ఇతరులు పాల్గొన్నారు.

## ఒకటవ వార్డులో గడప గడపకు ప్రచారం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
నల్లగొండ లోక్‌సభ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ,మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని ఒకటో వార్డులో కౌన్సిలర్ వేములకొండ పద్మ, సైదులు వార్డులో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... పేద ప్రజల పక్షాన నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## కేంద్రంలో మార్పు కోసం బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

**పరకాల, మే 8 (నినాదం న్యూస్)**
గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం మీద అధికారం చలాయించిన భారతీయ జనతా పార్టీ అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీలు 90 శాతం జనాభా ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అణిచివేయడం జరిగిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ప్రముఖ ఆర్థిక సామాజికవేత్త ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నడికూడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయం సాధించుకుందాం కేంద్రంలో మార్పు కోసం బీజేపి, బీఆర్ఎస్ లను ఓడిద్దాం అనే కరపత్రం ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు తెలంగాణను ఏలుకొని, దోచుకుని రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులపాలు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఓడించారు. కుటుంబ ఆధిపత్య, నియంతృత్వ దోపిడి పాలన కొనసాగించారని, అలాంటి ప్రజా వ్యతిరేక పాలకులను ఓడించాలని పరకాల నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫోన్ టాపింగు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల కబ్జాలు చేసి ప్రభుత్వ ధనాన్ని దోచుకుని అనేక దందాలకు పాల్పడ్డ కుటుంబం నాయకత్వం వహిస్తున్న ఆ పార్టీని మరోసారి ఓడించాలని విజ్ఞప్తి చేశారు.గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలుపరచిన ఆర్థిక, సామాజిక విధానాలు తిరోగమన దిశలో ఉన్నాయని ప్రొఫెసర్ కూరపాటి ఎద్దేవ చేశారు. ప్రజలకు జివిస్టి పేరుతో డీజిల్, పెట్రోల్, గ్యాస్ మొదలగు నిత్యావసర వస్తువులపై విపరీతమైన పన్నులు పెంచి పేదల నుండి ప్రతి నెల 2 లక్షల పదివేల కోట్ల రూపాయలు వసూలు చేసి కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టుతుందని, దేశంలో 8 లక్షల పేద రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ వ్యవసాయాన్ని సంక్షోభం నుండి కాపాడలేకపోయారని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరలను ఇవ్వలేకపోయారని ప్రొఫెసర్ వెంకట్ నారాయణ ఆందోళన చెందారు. ఈ



సమావేశంలో పాస్, నాయకులు డాక్టర్ చందా మల్లయ్య, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, ఓబీసీ నాయకులు బొమ్మ చంద్రమౌళి, నారగాని కుమారస్వామి, వాంకే రాజయ్య, ఈర్ల చిన్ని, తాళ్ల నవీన్, లింగంపల్లి బిక్షపతి, నారగాని ఐలయ్య, రావుల సురేష్, అట్టెం బాబు, పుట్ట శ్యామ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా హెన్రి డునంట్ జయంతి వేడుకలు




**నిజామాబాద్ ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం ని పురస్కరించుకొని నిజామాబాదు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవనంలో బుధవారం హెన్రి డునంట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిది గా జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి పద్మావతి హెన్రి డునంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ గణనీయమైన సేవలను అందిస్తూ రాష్ట్ర స్థాయిలోనే బంగారు పతకాలు అందుకొని ఆదర్శంగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలోనూ జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలన్నారు. తలసేమియా రక్తమార్పిడి రెడ్ క్రాస్ సేవలు జిల్లాలో విశృతంగా జరుగుతున్నాయని అభినందించారు. రక్త నిధి సేవలు సైతం ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయన్నారు. పలు సందర్భాల్లోనూ రెడ్ క్రాస్ విశిష్టమైన సేవలను అందిస్తూ రక్తదాతలు అంతా అపన్నా సమయాల్లో బాధితులను మానవ సేవను మానవతీయ కోణంలో నిలుపుతున్నారు. సంస్థ అందరికీ అందుబాటులో ఉండి విశిష్టమైన విలక్షణమైన సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. అలాగే మంగళవారం బాల్ భవన్ లో జరిగిన వ్యాసరచన , చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులను అందచేశారు. ఇందూర్ మదర్ హుడ్ ఆసుపత్రి సౌజన్యంతో ప్రచురించబడిన వడ దెబ్బ నివారణ జాగ్రత్తలు మీద కరపత్రాలు జడ్జి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ బస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ ,జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి జి అరుణ్ బాబు, ఘనపురం వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే, బిజెపి ఎంపీ అరవింద్ పశు బోర్డు పేరుతో మోసం చేసి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమి చేయలేకపోయారని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల విమర్శించారు. బుధవారం నగరంలోని 40 వ డివిజన్ గౌతమ్ నగర్ ఆటో స్టాండ్ నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే ఢిల్లీలో సైతం ప్రశ్నించే గొంతు మనదవుతుందన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీ ల పేరుతో మోసపోయామని తెలుసుకొని మళ్లీ మార్పు రావాలి, బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాల ద్వారా నిరుపేద ప్రజలకు అండగా ఉండేదని, అవి ప్రస్తుతం కనుమరుగైన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రౌడీ రాజ్యం రాజ్యమేలుతుందని, రైతు రాజ్యం ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకునే నాధుడే లేకుండా పోయారన్నారు. అందుకే ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండునీతు కిరణ్, 40వ డివిజన్ అధ్యక్షులు మెతుకు శివకుమార్, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాగూర్, సత్య ప్రకాష్, రవి చందర్ తడ్కల్ శ్రీను ,గాండ్ల లింగం, డీ జి గోవింద్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, మే 8 (నినాదం న్యూస్)**
భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం అమిస్తాపూర్ లో ఏర్పాటు చేసిన చేరికల సమావేశంలో వారు టిఆర్ఎస్ పార్టీని వీడ కాంగ్రెస్ పార్టీలో చేరారు . కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నుండి సింగిల్ విండో డైరెక్టర్ యాదగిరి రవికుమార్, ఉన్ని సంఘం డైరెక్టర్ యాదగిరి దయానంద్, శాలివాహన సంఘం అధ్యక్షులు కుమ్మరి బందెన్న, కోరె శేఖర్, కె సి బాబయ్య,దుప్పల్లి కళ్యాణ్, గుంత శివరంజన్ , యం డి షాకీర్ , లింగగాళ్ళ రామచంద్రయ్య, లింగగాళ్ల రాజు , చింతకుంట శ్యాంకుమార్, ముద్దాని చంద్రశేఖర్, కుమ్మరి ఆంజనేయులు, బోడ శివరాములు, సాత్పుడి శ్రీశైలం, ముద్ధాని మహేష్, ముద్దానీ పవన్ కుమార్, ముద్దని హరిప్రసాద్, యాదగిరి లక్ష్మి ప్రసాద్, కామారం చంద్రశేఖర్, కుమ్మరి ఎల్లప్ప, కుమ్మరి నగేశ్, కుమ్మరి నర్సింలు , కుమ్మరి శాంతయ , కుమ్మరి ఆంజనేయులు ,కుమ్మరి రాజు. కుమ్మరి అభి , కుమ్మరి నర్సింలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మట్టి ఆనంద్, దుప్పల్లి అరవింద్ తమప్ప ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపించాలి

- సీపీఎం మానుకోట జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**తొర్రూరు, మే 8 (నినాదం న్యూస్)**
రాముడిని సైతం రాజకీయం చేస్తూ మతతత్వ బిజెపి పార్టీ అభ్యర్థిని ఓడించి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో తొర్రూరు మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మండల కమిటీ సభ్యుడు మార్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం మండల విస్తృతస్థాయి సమావేశానికి సాధుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాయ మాటలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగ.. పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల పై మోయలేని బరువును మోపిన ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మోడీ నియంతృత్వ పాలనతో హిట్లర్ ను సైతం మరిపిస్తున్నాడని న్యాయస్థానాలను సైతం తన ఆధీనంలో ఉంచుకొని వారి పార్టీకి అనుకూలంగా తీర్పు ఇచ్చేలా శాసిస్తున్న నియంత మోడీ అని



విమర్శించారు. నల్లధనం బయటికి తీసి పేదలకు పంచుతానని చెప్పిన బిజెపి ప్రభుత్వం నల్లధనం బయటికి తీసి మాట దేవుడెరుగు ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని ప్రైవేటుపరం చేస్తూ భారతదేశాన ఆదాని అంబానీ లకు తాకట్టు పెడుతున్నాడని అన్నారు. మరోసారి అధికారంలోకి మోడీ ప్రభుత్వం వస్తే న్యాయవ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకున్న మోడీ రాజ్యాంగాన్ని సైతం మారుస్తానని బహిరంగంగా సవాలు విసురుతున్న మోడీ అవలంబిస్తున్న తీరును ప్రజలందరూ గుర్తెరిగి మతతత్వ బిజెపి పార్టీ అభ్యర్థులను ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి పంపాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. రాముడు రాముడు అంటూ రామ జపం చేస్తున్న నరేంద్ర మోడీ రాముడు ఆలంభించిన తీరును తుంగలో తొక్కి అధికారం కోసం రామున్ని సైతం రాజకీయం చేసిన నియంత నరేంద్ర మోడీ అని విమర్శించారు. రామజపం చేస్తున్న నరేంద్ర మోడీ తండ్రి మాట కోసం పదవులను సైతం వదిలి అడవులకు వెళ్లిన ఆది పురుషుడు రాముడు అని... అలాంటి రామున్ని అడ్డుపెట్టుకొని మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న నియంతకు రాజకీయ సన్యాసం అంటే ఏమిటో రుచి చూపించాలని అన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, తొర్రూరు పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, బోర స్వామి, డొనుక దర్గయ్య, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, జంజిరాల శంకర్, ఉమ్మగాని యాకయ్య, పార్టీ సభ్యులు ధరావత్ యాకన్న, నరసింహ, మార్క సుధాకర్, యనమాల క్రాంతి, ఎండి నజీర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అయినా, సంక్షేమ పథకమైనా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది ఏ అభివృద్ధి అయినా సంక్షేమ పథకమైన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం లోని వేల్పూర్ మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్లో నిజాంబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తో కలిసి కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు. పదేళ్ళ బీ అర్ ఎస్ పాలనలో రేషన్ కార్డులు జారీ చేయలేదని, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయలేదని, టిఆర్ఎస్ బిజెపి ఏ సంక్షేమ పథకాలు అందించే అవకాశం లేదని ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తుందని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టులో భాగమైన 21 ప్యాకేజీ పనులు పూర్తి చేయలేక పోవడం తో సాగునీరు అందలేదని, రీడిజన్ పేరుతో పనుల్లో మరింత జాప్యం చేశారని, రైతులు పదేళ్ల నుండి ఏటా రెండు పంటలు కోల్పోయారన్నారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు అయిన ప్రశాంత్ రెడ్డి పదేళ్ల నుండి 21 ప్యాకేజీ పనులు ఎందుకు పూర్తి చేయించలేకపోయారు అని ప్రశ్నించారు. ఏడాది కాలంలో 21 ప్యాకేజీ పనులు పూర్తిచేసి సాగు నీరు అందించే బాధ్యత నాది అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. అరవింద్ ఐదేళ్ల కాలంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు.నిజామాబాద్ పార్లమెంటును కవిత




అభివృద్ధి చేయలేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని రాజకీయాలకతీతంగా గత ఎన్నికల్లో అరవింద్ కు మద్దతు తెలిపి గెలిపిస్తే ఐదేళ్ల కాలంలో అరవింద్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అరవింద్ పసుపు బోర్డ్ ఏర్పాటు చేస్తానని చెప్పి ఐదేళ్లు గడుస్తున్నప్పటికి పసుపు బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. వరికి ప్రత్యామ్నాయమైన పంట చెరుకు సాగుకు మద్దతుగా ఉన్న చక్కెర ఫ్యాక్టరీని 2015లో టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిందని, చక్కెర కర్మగారాలు సహకార రంగంలో ఏర్పాటు చేస్తే రైతులపై మరింత భారం పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు రు.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. జీవితంలో చివరికి వచ్చిన..ఆదరించండి..ఆశీర్వదించండి.. ఎంపిగా గెలిపించండి..అని జీవన్ రెడ్డి అభ్యర్థించారు.

## చదువు ఒక వజ్రాయుధం లాంటిది




**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
చదువు ఒక వజ్రాయుధం లాంటిదని, చదువుకుంటే విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. ప్రభు లింగం అన్నారు. వనపర్తి పట్టణంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో (ఎం పి హెచ్ డబ్ల్యు ఫిమేల్) ప్రథమ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు శిరీష 461, సెకండ్ ర్యాంకు 460, ద్వితీయ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు సానియా 960, సెకండ్ ర్యాంకు సుష్మా 938 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల యాజమాన్య సభ్యులు ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను శాలువా, భోకెలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభులింగం మాట్లాడుతూ.. విద్యార్థినీ, విద్యార్థులు వృత్తి విద్యను ఎంచుకోవడం వల్ల తొందరగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని కళాశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు బి.రామ్ రెడ్డి, ఎండి.చాంద్ పాష, సిబ్బంది అబ్దుల్ సాదిక్, శ్రీలక్ష్మి, రేణుక లు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘనుడు చామాల



**తుంగతుర్తి, మే 8 (నినాదం న్యూస్)**
అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ పబ్బం గడుపుతుందని ఆరు గ్యారంటీలు అని చెప్పి ప్రజలను మోసం చేసి గెలిచారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అడ్డగూడూర్ మండల కేంద్రంలోని పత్రిక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కేవలం ఐదు నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీ విఫలం ఐనదని కాంగ్రెస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం పైన లేదన్నారు.కేసీఆర్ తుంగతుర్తి పర్యటనతోనే నీటిని విడుదల చేశారని బస్సు యాత్రతో కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందని అన్నారు.అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఫెయిల్ అయ్యారనీ సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు ఏమి చేస్తాడో చెప్పడు కానీ కేసీఆర్ ను తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని అన్నారు.మానాయి కుంట బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసిన ఘనత తమదని అన్నారు.అభివృద్ధి,సంక్షేమం,ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా వ్యక్తి గత దూషణలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన నాయకుడు,భూ కబ్జాలు చేసిన నాయకుడిని ఈరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టారు.పార్లమెంటు లో గత పది సంవ్సరాల పాటు తెలంగాణ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎంపీ లు 1500 గంటలు మాట్లాడి తెలంగాణకు నిధులు తీసుకువస్తే బీజేపీ,కాంగ్రెస్ ఎంపీ లు మాత్రం కనీసం నాలుగు గంటలు కూడా మాట్లాడలేదని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరాలన్నా, ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి హామీలు అమలు జరిగే విధంగా చూసే ప్రశ్నించే తత్వం ఉన్న క్యామ మల్లేష్ నీ గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం కీర్తినగర్ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమలుగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అరిగోస పెడుతు%శీ% దని, రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ ఇవ్వక పంటలను ఎండబెడుతుందని, మహిళలకు 2500 పెన్షన్, వృద్దులకు, వితంతువులకు 4000 పెన్షన్ అన్నాడు.ఒక్కరికీ ఇచ్చిన దాఖలాలు లేవు అలాంటి పార్టీ కి ఎందుకెయ్యాలి ఓటు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**తొర్రూరు, మే 8 (నినాదం న్యూస్)**
అకాల వర్షాల అదృష్ట రైతుల ధాన్యం తడిసి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని.. అకాల వర్షాలతో పూర్తిగా ధాన్యం తడిసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం దంతాలపల్లి మండలంలోని గున్నేపల్లి గ్రామంలో అకాల వర్షానికి తడిచిన ధాన్యం రాశులను లింగన్న పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ నీట మునిగిన ప్రతి గింజ ప్రభుత్వమే గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. పంట పూర్తిగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే నష్ట పరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ధాన్యం తడిచిందనే సాకుతో దళారులు రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ధాన్యం తడిసిందని రైతులను మోసం చేసే దళారులను ప్రభుత్వమే కట్టడి చేయాలని అన్నారు. ఇప్పటికే పంట నష్టపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతుల పట్ల దళారులు గుదిబండగా మారి వారికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారని వీరి పైన అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ సర్వాన్, రైతులు కందుల కొమురయ్య, పొన్నటి సోమయ్య, పొన్నాల ఉమేష్, గొర్రె మల్లయ్య, ఎం రామ్మూర్తి, గండి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తే తీవ్రవాద సంస్థలే పెత్తనం చేస్తాయి..

- 2024 ఎన్నికలు హిందువుల ఉనికిని కాపాడేవి
- నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్


**నిజామాబాద్ ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ గెలిస్తే తీవ్రవాద సంస్థలే పేత్తనం చేస్తాయని, దేశంలో 2024 ఎన్నికలు హిందువుల ఉనికిని కాపాడేవని నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ధర్మపురి అరవింద్ విలేకరులతో మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ల లలో నిషేధిత సీమి సంస్థ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ గెలిపించాలని కరపత్రాలు పంచడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఒకప్పుడు సిమీ కార్యకలాపాలు జరిగాయని దాని నిషేధించిన తర్వాత ఉనికి లేకుండా పోయిందని ఇటీవల సిమీ పేరు (పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా) పిఎఫ్ఐ కార్యకలాపాలు వెలుగు చూడడంతో ఎన్ఐఏ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందేనని అన్నారు. 1973లో ఉత్తరప్రదేశ్ లోని అలీగడ్ యూనివర్సిటీలో సీమీ సంస్థ పురుడు పోసుకుందని దానిపై దేశంలో 17 ప్రాంతాల్లో బాంబు పేలుళ్లు, నిషేధిత కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద కేసులు నమోదయ్యాయని ధర్మపురి అరవింద్ అన్నారు. 27 మందిని సిమీ కార్యకర్తలు నాయకులకూ జైలు శిక్ష పడిందని గుర్తు చేశారు. సిమీ కార్యకలాపాలను నిషేధించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల దానిపై నిషేధాన్ని మరో ఐదు సంవత్సరాలు పొడిగించిందని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లాలో జగిత్యాల జిల్లాలో గతంలో ఐఎస్ఐ, పి ఎఫ్ ఐ కార్యకలాపాలతో పాటు రోహింగ్యాలకు పాస్ పోర్ట్ లు అందాయని అన్నారు. దేశంలో ఎక్కడా బాంబు పేలుళ్లు జరిగిన జగిత్యాల జిల్లా పేరు వెలుగులోకి వచ్చే పరిస్థితి వచ్చింది అన్నారు. నిషేధ సంస్థలకు ఐసిఐసిఎస్ మద్దతు ఉన్న విషయం కూడా విచారణలో వెల్లడైందని గుర్తు చేశారు. ఇటీవల గల్ఫ్ దేశాల్లోని కొన్ని మత సంస్థలు కూడా కాంగ్రెస్ కూ మద్దతు తెలపడం ఏమిటి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఎన్ఆర్సి, సిటిజన్ అమెండ్మెంట్ యాక్ట్ పై కాంగ్రెస్ స్టాండర్డ్ ఏంటిదనేది ఇప్పటికీ స్పష్టం చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాలన పగ్గాలు తీవ్రవాద సంస్థ




చేతుల్లో ఉంటాయని ఆరోపణలు చేశారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసి దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టుపెట్టవద్దని ప్రజలు ఆలోచించి విచక్షణతో బిజెపికే ఓటు వేయాలని అన్నారు.. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, న్యాలం రాజు స్రవంతి రెడ్డి, గద్దె భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# 200 మందితో మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

- కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు వరం
- బిఆర్ఎస్‌కి రాజీనామా చేసిన బుర్ర రమేష్
- బీఆర్ఎస్ నిర్వీర్యానికి ఇది సంకేతం
- నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు మాజీ సర్పంచ్ బుర్ర రమేష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి సుమారు 200 మంది కార్యకర్తలతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు..సిరిసేడు లో మాజీ సర్పంచ్ రమేష్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకత్వంపై విసుగు చెంది గత నెల రోజులుగా కార్యకర్తలు, నాయకులు పార్టీలకు రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు..భవిష్యత్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వీర్యం అవుతుందని దానికి సంకేతం సిరిసేడు అని అన్నారు.. సిరిసేడు లో వార్ వన్ సైడ్ అవుతుందని గత చరిత్రను తిరగరాస్తు అత్యధిక ఓట్లతో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా చేరికలు ఉన్నాయని, పెద్ద ఎత్తున పార్టీలో చేరిన గ్రామ శాఖ అధ్యక్షులకు, వార్డు సభ్యులకు, కుల సంఘాల నాయకులకి, మహిళలకి ధన్యవాదాలు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గౌరవం, గుర్తింపు ఉంటుందని, పార్టీకి అందించే సేవలను బట్టి భవిష్యత్తులో వారికి మరిన్ని ఉన్నత పదవులు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.. అనంతరం మాజీ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి, యువ నాయకుడు సౌమ్యుడు వొడితల ప్రణవ్ నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి సాధారణ పేదవాడి బ్రతికుని మార్చే విధంగా ఉన్నాయని అందుకే బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు.. భవిష్యత్తులో వొడితల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తూ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకు శక్తివంచన లేకుండా పనిచేస్తూ అందరి కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తూ భారీ మెజార్టీని అందిస్తామని నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కి హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నేరెళ్ల కుమార స్వామి, కురిమిండ్ల చిరంజీవి, పర్కాల విజయ్, మరిగిద్ద మొగిలి,రెడ్డి సారంగం, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కోడం రజిత – శ్రీనివాస్, మురహరి రాజు, మాజీ వార్డు సభ్యులు మురహరి పూర్ణచందర్,అనగోని మంజుల – రమేష్, ఆలేటి రమేష్, భోగం చంద్రమౌళి, జోడు రజిత– రాజు,భోగం విజయ– రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బీనవేని చిన్న మహిపాల్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి గొట్టే శేఖర్, బిజెపి నాయకులు మురహరి యాదగిరి,తిరుపతి,మైనార్టీ నాయకులు రఫీ, హుస్సేన్,గఫూర్,అంకూస్,తాజోద్దీన్,రాజాక్, గౌడ సంఘం నాయకులు నెరెళ్ల కనకయ్య,శ్రీనివాస్,విశ్వనాథం,నవీన్,ఇతర నాయకులు రాజీర్,తిరుపతి,మొగిలి,మండల పూల–జయమూర్తి, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, మే 8 (నినాదం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా రేపు కరీంనగర్ లో నిర్వహించే కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పార్టీ శ్రేణులను కోరారు. బుధవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసం లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యులతో ఏర్పాటు చేసిన సమావేశానికి గంగుల హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు రోడ్ షో కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని ఆయన సూచించారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ప్రతిరోజు గడపగడపకు వెళ్లి పార్టీ ప్రచారాన్ని విస్తృతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు ఎల్.రమణ, భాను ప్రసాద్ రావు, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు , కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, నగర అధ్యక్షులు చల్లా హరి శంకర్, పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, తిప్పర్తి లక్ష్మయ్య, తోట తిరుపతి,సుంకిశాల సంపత్ రావు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు. జమీలుద్దిన్ , సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం

- సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్



**మల్యాల, మే 8 (నినాదం న్యూస్)**
కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసినప్పటికీ కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిస్తామని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహన్ అన్నారు. బుధవారం మల్యాల మండలం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఎక్కువ ఉన్నందున ధాన్యం తూకం వేగంగా చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయే అవకాశం ఉన్నందున త్వరగా కొనుగోలు చేయాలని రైతులు చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఆయన ధాన్యం తడుస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధాన్యం తడిసినప్పటికీ చివరికి గింజ వరకు కొనుగోలు చేసి మిల్లులకు పంపిస్తామని ఆయన రైతులతో అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ రాంబాబు, డిఆర్డిఓ సంపత్ రావు, డిఎస్ఓ వెంకటేశ్వరరావు, డిఎం హథిరావు, మండల వ్యవసాయాధికారి చంద్ర దీపక్, ఏపీఎం రాజయ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం



**కరీంనగర్, మే 8 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోంది. కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన సుమారు పదిహేను కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కామిరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి రాజేందర్ రావు కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయామని, కార్యకర్తలను పురుగుల కంటే హీనంగా చూస్తున్నారని ఆరోపించారు. 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపిస్తామని సందర్భంగా హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు వీణవంక రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గొర్రెల కాపరి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు, శంకర్, కుమ్మరి సంఘం ఉపాధ్యక్షుడు ఎగుర్ల నారాయణ, ఎగుర్ల వీరయ్యతో పాటు మరో 10 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాకు అధ్యక్షులు సాయిని తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కాశిపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.వెలిచాల కార్యాలయంలో పొన్నం జన్మదిన వేడుకలు,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు క్యాంప్ కార్యాలయంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజేందర్ రావు కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా కార్కనగడ్డ కు చెందిన గండి శ్యామ్ కు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రావు యువసేన అధ్యక్షులు కాసారపు కిరణ్, గండి రాజేశ్వర్, గండి గణేష్, చిందం శ్రీనివాస్, సరిళ్ల రతన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు



**మల్యాల, మే 8 (నినాదం న్యూస్)**
కళ్యాణమండలం గొల్లపల్లి గ్రామానిలోని పలువురు బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలు బుధవారం చెప్పగానే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారిని ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన మోతుకు ఎరయ్య,గడ్డం బక్కయ్య,ఆధారవేణి గంగరాజం,లంబ మల్లేశం, బొజ్జ మల్లయ్య, కోరేరవి,బొంగని చిన్న మల్లేశం, కూడుకాల పెద్ద గంగన్న,పల్లికొండ రాజు తదితరులు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో పొన్నం జన్మదిన వేడుకలు




**కరీంనగర్, మే 8 (నినాదం న్యూస్)**
ఈరోజు రవాణా శాఖ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 57 వ జన్మదినం సందర్భంగా ఈరోజు నగరంలోని కరీముల్లా షా దర్గాలో చాదర్ సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగింది పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుండి 1987లో ఎస్ఆర్ఆర్ కాలేజ్ నుండి రాజకీయ జీవితం ప్రారంభించిన పొన్నం ప్రభాకర్ ఎస్సాఆర్ ఆర్ కాలేజ్ అధ్యక్షులుగా ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులుగా మరియు ఎన్ఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మార్క్ ఫెడ్ చైర్మన్గా ఎంపీగా ఎంపీల ఫోరం కన్వీనర్ గా మంత్రిగా ఎన్నో ఉన్నతమైన పదవులు చేపడుతూ ఇంతవరకు వచ్చినారు ఇంకా వారు ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కరిముల్లా షా దర్గాలో చాదర్ సమర్పించి దువా చేయడం జరిగింది ఈ చాదర్ సమాప్న కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ముమ్మద్ ఖలీమ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లాయిక్ ఖాదిరి, రాష్ట్ర పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ సమద్ నవాబ్ అబ్దుల్ కరీం డాక్టర్ నిజాం సలీం ముజాహిద్ భారీ బషీర్ అక్బర్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.


## బిల్డర్లు, తాపీ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా..

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, మే 8 (నినాదం న్యూస్)**
బిల్డర్లు, నిర్మాణ రంగ కార్మికులకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ది కరీంనగర్ జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కరీంనగర్ నగరం దినదినాభివృద్ధి చెందుతుందని, తాను ఎంపీగా గెలిచిన తర్వాత నిర్మాణరంగ వ్యవస్థను పటిష్టపరిచి, బిల్డర్లను, కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ తన జన్మభూమి అని, ఈ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు రప్పించి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా సంఘం తరపున ఉన్న ఓట్లన్నీ హస్తం గుర్తుపై వేయించి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బిల్డర్లు రాజేందర్ రావుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు హస్తపురం నారాయణ, మేక శ్రీనివాస్, కోశాధికారి దుర్గం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జమ్మికుంట మాజీ ఎంపీపీ



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్)**
ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గం లో టిఆర్ఎస్,బిజెపి పార్టీలు పూర్తిస్థాయిలో క్లీన్ స్విప్ట్ అయ్యే పరిస్థితి ఆగుపడుతుంది. బుధవారం హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజమల్లుగౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రణవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నేరెళ్ల రాజమల్లు గౌడ్ జమ్మికుంట మండలంలో మడిపల్లి గ్రామ వాస్తవ్యులు సర్పంచిగా, ఎంపీటీసీగా, ఎంపీపీగా గత 40 సంవత్సరాల నుంచి రాజకీయంగా ఏదో ఒక పదవిలో ఉంటూ ప్రజాసేవలో ఉన్నటువంటి వ్యక్తిగా మంచి గుర్తింపు ఉంది, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకమల్ల అశోక్, ఎగ్గేటి సదానందం, కాయితా లింగారెడ్డి పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ కార్నర్ మీటింగ్‌కు కదిలిన గులాబీ దండు



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్)**
బుధవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ కు జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం నుండి సుమారు 500 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా సమావేశానికి తరలివచ్చినట్టు కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి గట్టిపట్టున్న గ్రామాలలో విలాసాగర్ గ్రామం 1 విలాసాగర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పింగళి రమాదేవి రమేష్ ఆధ్వర్యంలో సుమారు 15 ట్రాక్టర్లలో 500 మంది మహిళలు యువకులు రైతులు స్వచ్ఛందంగా వినోద్ కుమార్ కార్నర్ మీటింగ్ కు హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వినోద్ కుమార్ గెలుపు ఖాయం అయిపోయిందని మెజార్టీ కొరకు మా ప్రయత్నం పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక వినోద్ కుమార్ అవుతాడని ఎవరికి ఏ సమస్య వచ్చినా మీకు అండగా మేము ఉంటామని ధైర్యం చెప్పే విద్యావేత్త బోయినపల్లి వినోద్ కుమార్ అని ఆయన అన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన అనుభవం విద్యావేత్త ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా బోయినపల్లి కుమార్ ను భారీ మెజార్టీతో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని రమేష్ తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్ కు పింగళి రమేష్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ కార్యకర్తలను తీసుకొని రావడం కనిపించింది.

## బీఆర్ఎస్‌లో చేరిక



**మల్యాల, మే 8 (నినాదం న్యూస్)**
మల్యాల మండలం ఓబుళపూర్ గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. వీరికి బిఆర్ఏస్ నాయకులు అల్లూరి అనిల్ రెడ్డి, పొన్నం మల్లేశం లు పార్టీ కండువాకప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పొనగంటి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు శ్రీ దే కృష్ణ చారి,సంఘం సభ్యులు శ్రీ గాదే రమేష్ శ్రీ గాదె హరీష్ సత్తయ్య శ్రీ గాదే భూలక్ష్మణ్ ఎదులాపురం స్వామి,శ్రీగాదే విష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న కాంగ్రెస్ నాయకుల ప్రచారం

- కార్యకర్తలతో కలిసి నాయకుల విస్తృత ప్రచారం
- గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఇంటింటి ప్రచారం



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ రావికంటి రాజు తన ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించే విధంగా కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని ప్రచారం చేశారు. జమ్మికుంట పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న ప్రతి దుకాణంలో ప్రతి ఇంటిలో వారిని కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గురించి వివరిస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని నిధులు వస్తాయని జమ్మికుంట మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కడితే వారు చేసింది ఏమీ లేదని మున్సిపాలిటీలో ఏ రోడ్డు చూసినా అధ్వానంగా ఉందని కనీసం షాపుల ముందు పార్కింగ్ పెట్టుకోవడానికి స్థలం కూడా లేకుండా భూ కబ్జాలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవినీతిపరుల గుండెల్లో భయం మొదలైందని ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం మనకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి మనకు మంచి భవిష్యత్తు ఇవ్వనున్నారని వారు తెలిపారు. ఏ ఇంటికి వెళ్లిన సాధారణంగా ఆహ్వానిస్తూ మా ఓటు చెయ్యి గుర్తుకే అంటూ ప్రజలు హామీ ఇవ్వడం సంతోషం కలిగిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. ప్రజలకు బిజెపి టిఆర్ఎస్ పార్టీలపై పూర్తిగా నమ్మకం పోయిందని కాంగ్రెస్ వస్తేనే దేశం బాగుంటుందని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రావి కంటి రాజకుమార్ పాతకాల అనిల్ వడ్డే కుమార్ అయిత రమేష్ సూదం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## డయాబెటిస్ రోగులకు
# ఈ పండు దివ్యాస్త్రం

**డయాబెటిస్ మహమ్మారికి నియంత్రణ తప్ప సరైన మందు అంటూ ఏం లేదు. కావున డయాబెటిక్ సమస్యతో బాధపడుతున్న రక్తంలో చక్కెర పరిమాణం పెరగకుండా నియంత్రణలో ఉంచుకోవడం చాలాముఖ్యం.. వాస్తవానికి.. ఈ సమస్య ఉన్న వారి శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించదు లేదా అవసరమైన దానికంటే తక్కువగా విడుదల అవుతుంది. దీని కారణంగా, రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. దీనినే మధుమేహం (డయాబెటిస్) అంటారు.**

కొన్ని ఇంటి నివారణలతో మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.. అలాంటి వాటిలో ఉసిరికాయ ఒకటి.. ఉసిరిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో విటమిన్ సి, ఫైబర్, ఫోలేట్, ఫాస్పరస్, పిండి పదార్థాలు, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. కావున మధుమేహ వ్యాధిగ్రస్తు లకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**ఉసిరి పొడి:** మీరు ఎండబెట్టడం ద్వారా ఉసిరి పొడిని తయారు చేసుకోవచ్చు. లేదా మార్కెట్‌లో కూడా దొరుకుతుంది. మీరు ఈ పొడిని స్మూతీస్, పెరుగు లేదా గంజితో కలిపి తినవచ్చు. ఉసిరికాయ దాని పోషక గుణాలలో ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**ఉసిరి రసం:** ఉసిరికాయను మెత్తగా నూరి దాని రసాన్ని తీసి అందులో కాస్త నల్ల ఉప్పు కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మేలు జరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

**ఉసిరికాయ పచ్చడి:** ఉసిరికాయను తేలికగా ఆవిరి చేసి, మిరపకాయలు, పసుపు, ఆవాలు, మెంతులు, జీలకర్ర, గరంమసాలా వంటి మసాలా దినుసులతో మ్యారినేట్ చేసి,



రుచికి ఉప్పు వేసి బాగా కలపి పచ్చడి చేసుకోవచ్చు.. దీనితో ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

**ఉసిరి చట్నీ:** ఉడకబెట్టిన ఉసిరిలో పచ్చిమిర్చి, వెల్లుల్లి, అల్లం, పుదీనా ఆకులు, రుచికి సరిపడా ఉప్పు వేసి గ్రైండ్ చేసి చట్నీ తయారు చేసుకోవాలి. మీరు రోజులో ఎప్పుడైనా మీ భోజనంతో పాటు హాయిగా తినవచ్చు. ఇది జీర్ణక్రియకు కూడా చాలా మేలు చేస్తుంది.

**ఉసిరికాయ సలాడ్:** క్యారెట్, బీట్‌రూట్, దోసకాయ, ముల్లంగి, అల్లం, కొన్ని ఆకు కూరలతో తురిమిన ఉసిరికాయను కలపడం ద్వారా సలాడ్ సిద్ధం చేసుకోవచ్చు.. ఇది ఆహారం రుచిని పెంచుతుంది.

## సోంపు వాటర్
# తాగితే...



అవని

**సోంపు గింజలలో బయోయాక్టివ్ కాంపౌండ్స్ కారణంగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆహారంలో సోంపు గింజల వాటర్‌ను చేర్చుకోవడం ద్వారా సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చు. సోంపు గింజలలో అనెథోల్ వంటి నూనెలను కలిగి ఉంటాయి. జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. జీర్ణక్రియలో సాయపడతాయి. ఉబ్బరం తగ్గడమే కాకుండా మృదువైన ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. తద్వారా మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చు.**



సోంపు గింజలలో కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటాయి. జీర్ణశయాంతర ప్రేగులలోని కండరాలను కదిలించడంలో గ్యాస్, ఉబ్బరాన్ని తగ్గించడంలో సాయపడతాయి. సోంపు గింజల నీటిలో మంటను తగ్గించే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. జీర్ణవ్యవస్థలో కలిగే ఎసిడిటీని తగ్గించడం ద్వారా అజీర్ణం, గుండెల్లో మంటను తగ్గించడంలో సాయపడతాయి.

కొన్ని అధ్యయనాల ప్రకారం.. సోంపు గింజలలోని సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. భోజనం తర్వాత రక్తంలో చక్కెరను తగ్గించడంలో సాయపడతాయని సూచిస్తున్నాయి. మధుమేహం ఉన్న వ్యక్తులకు లేదా డయాబెటిస్ రిస్క్ ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. సోంపు గింజల వాటర్ తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. జీవక్రియను పెంచడం లోనూ బరువు తగ్గడంలోనూ సాయపడు తుంది. అదనంగా, మూత్ర విసర్జన సాఫీగా ఉంటుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. సోంపు గింజలలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. సోంపు గింజల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వయస్సు-సంబంధిత మచ్చలు తగ్గుతాయి. ఇతర కంటి అనారోగ్య సమస్యల నుంచి రక్షణ పొందవచ్చు.



విటమిన్ సి, ఐరన్ వంటి సోంపు గింజలలో ఉండే విటమిన్లు, ఖనిజాలు ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు తోడ్పడతాయి. సోంపు గింజల నీటిని తీసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాల నుంచి రక్షణ అందిస్తుంది. సోంపు గింజలలో పొటాషియం ఉంటుంది. సోడియం లవణాలను ఎదుర్కోవడం ద్వారా రక్తపోటును నియంత్రిస్తుంది. సోంపు గింజలలోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సాయపడుతుంది. గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# టాటా నుంచి
# కొత్త సీఎన్‌జీ కారు..
## లాంచింగ్ ఎప్పుడంటే..




**ప్రముఖ కంపెనీ టాటా నుంచి విడుదలైన ఎస్‌యూవీలలో నెక్సాన్ ఒకటి. ఈ కారుకు మార్కెట్ లో మంచి ఆదరణ లభించింది. అమ్మకాలలో కూడా ముందుకు దూసుకుపోయింది. ఇప్పుడు ఈ కారును సీఎన్ జీ వెర్షన్ లో తీసుకువచ్చేందుకు కంపెనీ సన్నాహాలు చేస్తుంది.**

ఎప్పుడు విడుదల చేస్తుందనే విషయంపై స్పష్టత లేనప్పటికీ ఈ విషయం మార్కెట్‌ను ఊపేస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం నెక్సాన్ సీఎన్‌జీ వెర్షన్ విడుదలకు కొన్నినెలల సమయం పడుతుంది. మారుతీ బ్రెజ్జాతో ఈ టాటా కారు పోటీపడుతుందని భావిస్తున్నారు.

త్వరలో విడుదల ..
2024లో కారును విడుదల చేయడానికి టాటా మోటార్స్ పనిచేస్తోంది. ఇప్పటికే హ్యారియర్, సఫారీ ఎస్ యూవీల కొత్త ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌లను మార్కెట్ కు పరిచయం చేసింది. ఇక నెక్సాన్ సీఎన్ జీ వెర్షన్ ను విడుదల చేసేందుకు సన్నద్ధమైందని తెలుస్తోంది. ఇటీవల ఈ కారును అనేక సార్లు పరీక్షించారు. గత సంవత్సరం జరిగిన ఆటో ఎక్స్‌పో మోటార్ షోలో కూడా ప్రదర్శించారు. దీంతో నెక్సాన్ త్వరలోనే విడుదల కానుందని భావిస్తున్నారు. రాబోయే నెలల్లో తేదీ నిర్ణయించి ఉంటారని అంచనా వేస్తున్నారు. 5 స్టార్ జీఎన్ సీఏపీ రేటెడ్ నెక్సాన్ కారు భారతీయ మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న సబ్-4 మీటర్ ఎస్ యూవీగా చెప్పవచ్చు. హ్యుందాయ్ వెన్యూ, మారుతీ సుజుకి బ్రెజ్జా వంటి కార్లకు పోటీగా ఉంది.

టాటా నెక్సాన్ సీఎన్ జీ ధర..
ప్రస్తుతం నెక్సాన్ కారును వివిధ ఇంధన రకాలు, ప్రసార ఎంపికలలో విక్రయిస్తున్నారు. దీనిలో 6-స్పీడ్ ఎంటీ, 7 స్పీడ్ డీసీఏ, 6 స్పీడ్ ఏఎమ్టీ, 5 స్పీడ్ ఎంటీ వరకూ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లు ఉన్నాయి. అలాగే పెట్రోలు, డీజిల్, ఎలక్ట్రిక్ వెర్షన్ లో కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం ఈ కారు ధర (ఐసీఈ) రూ. 8.14 లక్షల (ఎక్స్ షోరూమ్, ఢిల్లీ) నుంచి రూ.15.80 లక్షల (ఎక్స్ షోరూమ్, ఢిల్లీ) వరకు ఉంది. అలాగే సీఎన్ జీ కారు 9.50 లక్షల నుంచి 10.50 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఫీచర్లు..
టాటా నెక్సాన్ అంతర్గత లేఅవుట్ స్థిరంగా ఉంటుంది. 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, టచ్ స్క్రీన్ సిస్టమ్, వైర్‌లెస్ స్మార్ట్‌ఫోన్ ఛార్జర్, రెండు స్పోక్ స్టీరింగ్ వీల్‌పై ఇల్యూమినేటెడ్ టాటా లోగో, ఏసీ కంట్రోల్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, సన్‌రూఫ్ వంటివి ఉంటాయని భావిస్తున్నారు. నెక్సాన్ సీఎన్ జీ 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్తో వస్తుంది. ప్రస్తుతం ఉన్న పెట్రోల్ వెర్షన్ లో నెక్సాన్ 118 హెచ్పీ శక్తిని, 170 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. అయితే సీఎన్జీ వెర్షన్ లో అవుట్‌పుట్ కొద్దిగా తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఇది ట్విన్ సిలిండర్ సీఎన్ జీ ట్యాంక్‌తో కూడా వస్తుంది.

సీఎన్‌జీ వాహనాలకు డిమాండ్..
ఇటీవల దేశంలో సీఎన్ జీ వాహనాలకు డిమాండ్ బాగా పెరిగింది. దీంతో ఆటో మొబైల్ సంస్థలు ఆ వాహనాలపై ఫోకస్ చేశాయి. ఈ విషయంతో టాటామోటార్స్ ముందంజలో నిలుస్తుంది.

నినాదం మార్కెట్

# అక్షయ తృతీయ రోజు కారు కొనాలని ప్లాన్ చేస్తున్నారా?
## ఈ బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలు

**మే 10 శుక్రవారం నాడు దేశంలో అక్షయ తృతీయ పండుగను జరుపుకుంటారు. అక్షయ తృతీయ రోజున బంగారం, నగలు, ఇల్లు, కారు కొనడం శుభప్రదంగా భావిస్తారు. చాలా మంది ఈ రోజున బంగారు ఆభరణాలు, కార్లు, ఇళ్లు కొంటారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి వాహన పరిశ్రమ కూడా సిద్ధంగా ఉంది. సాంప్రదాయకంగా బంగారం కొనుగోళ్లతో ముడిపడి ఉన్న ఈ పండుగ కార్లు, బైక్‌లను కొనుగోలు చేయడానికి కూడా ఒక అవకాశం. ఖాతాదారులను ఆకర్షించేందుకు బ్యాంకులు చౌకగా రుణాలు అందజేస్తున్నాయి. అంతేకాకుండా ప్రాసెసింగ్ ఫీజులో కూడా తగ్గింపు ఇస్తున్నారు.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంక్ తక్కువ వడ్డీకి కార్ లోన్‌లను ఆఫర్ చేస్తున్నాయి. ఈ బ్యాంకులు 8.70% నుండి 9.10% వరకు వడ్డీ రేట్ల వద్ద నాలుగు సంవత్సరాల కాలానికి రూ.10 లక్షల వరకు కార్ లోన్‌లను అందిస్తున్నాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:
ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు సంవత్సరాల కాలానికి రూ. 10 లక్షల కొత్త కారు రుణాలపై 8.70 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తోంది. ఇందులో ఈఎంఐ రూ.24,565 అవుతుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: భారతదేశపు అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్ లోన్‌పై 8.75 శాతం వడ్డీని వసూలు చేస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌లతో




సహా ఇతర బ్యాంకులు కూడా నాలుగేళ్ల కాలానికి 8.75 శాతం వడ్డీకి కార్ లోన్‌లను అందిస్తున్నాయి. ఇందులో ఈఎంఐ రూ.24,587.బ్యాంక్ ఆఫ్ ఇండియా: బ్యాంక్ ఆఫ్ ఇండియా అటువంటి కారు రుణంపై 8.85 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. దీని ఈఎంఐ రూ.24,632.బ్యాంక్ ఆఫ్ బరోడా: బ్యాంక్ ఆఫ్ బరోడా నాలుగు సంవత్సరాల కాలవ్యవధికి రూ. 10 లక్షల కొత్త కారు రుణంపై 8.90 శాతం వడ్డీ రేటును వసూలు చేస్తుంది. ఈ సందర్భంలో ఈఎంఐ రూ. 24,655 అవుతుంది. ICICI బ్యాంక్: ప్రైవేట్ బ్యాంక్ ICICI బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 10 లక్షల రూపాయల కొత్త కారు రుణంపై 9.10 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. EMI రూ.24,745 అవుతుంది. యాక్సిస్ బ్యాంక్: యాక్సిస్ బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 9.30 శాతం వడ్డీ రేటుతో రూ. 10 లక్షల కారు రుణాన్ని అందిస్తోంది. ఈ సందర్భంలో ఈఎంఐ రూ. 24,835 అవుతుంది. HDFC బ్యాంక్: ఈ బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 9.40 శాతం వడ్డీ రేటుతో కార్ లోన్‌ను అందిస్తోంది. రూ. 10 లక్షల కార్ లోన్‌పై ఈఎంఐ రూ. 24,881 అవుతుంది.

# ఆధార్ ఉచిత అప్‌డేట్‌ని ఎప్పటి వరకు పొడిగింపు ఉందో తెలుసా?

దేశంలోని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేందుకు మీ గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డ్ ఒక ముఖ్యమైన పత్రంగా మారింది. ఆధార్ కార్డ్‌లో మీ వ్యక్తిగత, బయోమెట్రిక్ వివరాలు ఉంటాయి.ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి వాటిని అప్‌డేట్ చేయడం తప్పనిసరి. మీరు గత కొన్నేళ్లుగా మీ ఆధార్ కార్డ్‌ని అప్‌డేట్ చేయకుంటే ఇప్పుడు దాన్ని ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు .అయితే ఆధార్ కార్డులో ఎలాంటి మార్పు చేయా లన్నా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో చిరునామా, మొబైల్ నంబర్ మార్చుకోవడానికి రూ.50 ఫీజు చెల్లించాలి. ఇతర మార్పులు చేయడానికి కూడా మీరు రుసుము చెల్లించాలి.

**ఉచిత అప్‌డేట్ తేదీ పొడిగింపు**
ఆధార్ కార్డును ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార




సంస్థ గడువును పొడిగించింది. ఇప్పు డు ఆధార్ కార్డ్ హోల్డర్లు జూన్ 14 వరకు ఎటువంటి రుసుము చెల్లించ కుండా తమ ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవచ్చు. దీని తర్వాత మీరు అప్‌డేట్ కోసం రుసుము చెల్లించాలి.

**ఆధార్‌ను ఎవరు అప్‌డేట్ చేయాలి?**
ఆధార్ అప్‌డేట్, ఎన్‌రోల్ రెగ్యులేషన్ 2016 ప్రకారం.. ప్రతి ఒక్కరు ఆధార్ తీసుకుని 10 సంవత్సరాలు దాటిన వారు తప్పకుండా అప్‌డేట్ చేసుకోవాలి. గుర్తింపు రుజువు, చిరునామాను అప్‌డేట్ చేయాలి. బ్లూ ఆధార్ కార్డు ఉన్న వారికి కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బ్లూ ఆధార్ అందిస్తారు. ఆధార్ ఉన్నవారు తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, లింగం, ఫోన్ నంబర్, ఇమెయిల్ చిరునామా, ఇతర అప్‌డేట్ చేయవచ్చు.

ఈ విధంగా ఆధార్ ఎక్కడ ఉపయోగించబడుతుందో తనిఖీ చేయండి
ముందుగా https://uidai.gov.in%/¿ì వెళ్లి, My Aadhaar డ్రాప్ డౌన్ కింద కనిపించే Aadhaar Servicesపై క్లిక్ చేయండి. ఆధార్ సర్వీసెస్‌లో అథెంటికేషన్ హిస్టరీకి వెళ్లండి. ఇక్కడ ఆధార్ నంబర్, క్యాప్చా నమోదు చేయండి. మీ నంబర్‌కు OTP వస్తుంది. దీన్ని నమోదు చేసిన తర్వాత, ప్రమాణీకరణ రకం తదుపరి పేజీలో కనిపిస్తుంది. ఇందులో అన్నీ ఎంచుకోండి. ఇది జనాభా, బయోమెట్రిక్ ప్రమాణీకరణ చరిత్ర కనిపిస్తుంది. ఇక్కడ మీరు ఎన్ని నెలల పాట తనిఖీ చేయాలనుకుంటున్నారో తేదీ పరిధిని ఎంచుకోవచ్చు.గత 6 నెలల ఆధార్ చరిత్రను చూడవచ్చు.మీరు దీన్ని PDFలో కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీని కోసం, పేరు లోని మొదటి నాలుగు అక్షరాలను క్యాపిటల్‌లో రాసి, తరువాత పుట్టిన సంవత్సరాన్ని రాయాల్సి ఉంటుంది.

# మైకుల హోరు.. ప్రచార జోరు

- పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి మూడు రోజులే గడువు
- బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్ పాల్గొంటున్న ముఖ్య నేతలు
- గ్రామాల్లో ఇంటింటికి ప్రధాన పార్టీల కార్యకర్తలు
- పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలను కలిసి మద్దతు కోరుతున్న ప్రధాన పార్టీల నాయకులు





**పెద్దపల్లి ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి గడువు దగ్గర పడుతోంది. మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ప్రచారం జోరందుకుంది. ఈనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనుండగా, 11వ తేదీ సాయంత్రం వరకు మాత్రమే ప్రచారానికి గడువుంది. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు, ముఖ్య నేతలు, నాయకులు,కార్యకర్తలు ప్రచారంలో మునిగి తేలుతున్నారు. గెలుపే ధ్యేయంగా ప్రధాన పార్టీల నాయకులు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పెద్దపల్లి లోక్ సభ వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీజేపీ అభ్యర్థిగా గోమాసె శ్రీనివాస్ తో వివిధ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 42 మంది బరిలో నిలిచారు. ఇందులో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాలున్నాయి.

**వీటి పరిధిలో 15 లక్షలకు పైగా ఓటర్లున్నారు**

ఐదు నియోజకవర్గాల్లో సింగరేణి కార్మికులు అధికంగా ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు అటువైపే దృష్టి కేంద్రీకరించి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతుగా మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్ లు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, దుర్గం చిన్నయ్య, బాల్క సుమన్, దివాకర్ రావు లతో పాటు ఇతర నాయకులు ప్రచారం చేస్తున్నారు. బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు మద్దతుగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అధ్యక్షులు సునీల్ రెడ్డి, రఘునాథరావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, ఇతర ముఖ్య నాయకులు ప్రచారం చేస్తున్నారు. మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉండడంతో నాయకులు, కార్యకర్తలు బృందాలుగా విడిపోయి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ప్రధాన పార్టీల ప్రచార రథాలు గ్రామాల్లో గల్లీగల్లీ లో తిరుగుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రధాన పార్టీ అభ్యర్థుల పాటలను హోరెత్తిస్తున్నాయి.

**ముఖ్య నేతల ప్రచారం**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీల అభ్యర్థుల తరపున ముఖ్య నేతలు పర్యటించి పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ తరపున ధర్మపురి నియోజకవర్గంలో వేయించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరిఖని, మంచిర్యాలలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కు మద్దతుగా పెద్దపల్లిలో నిర్వహించిన జన సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. మంథనిలో మంగళవారం బిజెపి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభకు రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ హాజరయ్యారు.

**ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ప్రచారం**

ఎండల తీవ్రత దృష్ట్యా రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ఉదయం సాయంత్రం ప్రచారం నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం పూట విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశాలకు వెళుతుండగా ప్రధాన పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు అక్కడికే వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనివల్ల అందరినీ ఒకే చోట కలిసి మాట్లాడే అవకాశం చిక్కుతోంది. అలాగే వ్యాపార సముదాయాలు, రద్దీ ప్రాంతాల్లోనూ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు.

**సింగరేణి గనుల వద్ద ప్రచారం**

పెద్దపల్లి నియోజకవర్గంలో అధికంగా ఉన్న సింగరేణి కార్మికులు నిర్ణయాత్మక శక్తిగా మారనుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు వీరి ఓట్లపై గురిపెట్టాయి. సింగరేణి కార్మికులను కలిసేందుకు ప్రాధాన్యమిస్తూ గనుల వద్ద ప్రచారం నిర్వహిస్తున్నారు. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, గోదావరిఖని ప్రాంతాల్లోని భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాంతాలకు వెళ్లి కార్మికుల మద్దతు కోరుతున్నారు.

## ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**సుల్తానాబాద్, మే 8 (నినాదం న్యూస్)**
కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత కొనుగో లు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు స త్వరమే తరలించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించా రు.ఈ మేరకుబుధవారం అదనపు కలెక్టర్ సు ల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, సుగ్లాం పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగో లు కేంద్రాలను తనిఖీ నిర్వహించారు.ఈ సంద ర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.రైతుల వద్ద నుంచి కొ నుగోలు చేసిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, రై స్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉ న్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంరక్షించుకునేందు కు అవసరమైన చర్యలు తీసుకోవాలని, టార్ఫాలిన్లను సిద్దంచేసుకోవాలనిసూచించారు.తడిసి న ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీ సుకుని రావాలని,నాణ్యమైన ధాన్యాన్నిపూర్తి స్థాయిలో కొనుగోలుచేయడంజరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొను గోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,డిటి శంకర్, సీఈవో బుర్ర సంతోష్ తోపాటు రైతులు,సంబంధిత అధికారు లు,తదితరులు పాల్గొన్నారు.

## అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- టీజీవో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్



**మంథని, మే 8 (నినాదం న్యూస్)**
అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని టీజీవో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు తూము రవీందర్ పటేల్ అన్నారు. బుధవారం మంథని తహసిల్దార్ కార్యాలయంలో ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది చాలా విలువైనదని అందరూ కచ్చితంగా 13వ తేదీన జరిగే పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పెద్దపెల్లి ఎంపీగా కొప్పులను గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే చందర్



**గోదావరిఖని, మే 8 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన రామగుండం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గీత కార్మికులను కలిసి.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలనను వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ను ఎంపీగా గెలిపించుకొని.. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## అబద్దాలతో మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటే..

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని, మే 8 (నినాదం న్యూస్)**
నాటి నుంచి నేటి వరకు అబద్దాలు చెప్పి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. మంథని మండలం గుంజపడుగు గ్రామంలోనీ ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆ పథకాలను అమలు చేస్తామంటూ మభ్యపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలుచేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, ఓట్ల కోసం వచ్చే నాయకులను ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై ప్రజలు నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేశారని, మహలక్ష్మి పేరున నెలకు రూ.2500ఇస్తామని ఇప్పటి వరకు ఏ ఒక్కరికైనా అందించారా అని ఆయన ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, ప్రజాసేవ, అభివృద్దిని ఆకాంక్షించే ఈశ్వరన్నను ఆశీర్వించి ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూముల్లోకి సింబల్ లోడింగ్ యూనిట్లు

- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్)**
భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చామని రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్ యూనిట్ లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వీవీ ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిట్లు అంటారని తెలిపారు. సింబల్ లోడింగ్ యూనిట్ లను ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్,ఈడిఎం కవిత పాల్గొన్నారు.


## కాకర్లపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్...

- కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఉప సర్పంచ్
- ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, మే 8 (నినాదం న్యూస్)**
మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మంథని పట్టణంలో ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ ఇసెంపల్లి మహేందర్,వార్డ్ మెంబెర్ ఎనగందుల రవి,నాయకులు,కార్యకర్తలు, మహిళలు దాదాపు 40 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికీ మంత్రి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాదిగ జెఎసి జిల్లా అధ్యక్షులు,బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక్ సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరగా మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని కాంగ్రెస్ లో చేరుతున్నట్టు వారు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జెఎసి వ్యవస్థాపకులు. డా. పిడమర్తి రవి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందనీ అన్నారు.వారితో పాటు.పాయిల సుమన్,కలువల రాజేశం,కొండ శ్రీను, ఆసరి కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన ఓదెలు, ఉపాధ్యక్షులు కన్నెబోయిన కుమారస్వామి,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల గెలుపు కోసం బొడ్డుపల్లి విస్తృత ప్రచారం



**గోదావరిఖని, మే 8 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శ్రీ కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ గెలుపుకై బి ఆర్ ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం రామగుండం పట్టణంలోని 21వ డివిజన్లో గల విద్యుత్ నగర్ లో మెయిన్ రోడ్ లో గల వ్యాపార దుకాణాలలో మరియు ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనా పై గల రెండవ నెంబర్ పై కారు గుర్తుపై ఓటు వేయాలని నమస్కరిస్తూ అభ్యర్థించడం జరిగింది. ఏ ఓటర్ను అడిగిన తప్పకుండా మేము బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేస్తామని చెప్పారు ఎందుకంటే కెసిఆర్ పాలనలో మా కుటుంబాలుకు సంక్షేమ పథకాలు తీసుకున్నామ కావున మా పూర్తి మద్దతు బి ఆర్ ఎస్ పార్టీకే ఉంటుంది అని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు శివరాత్రి గంగాధర్,ఎండి అత్తరుద్దీన్, ఆసాది వేణుగోపాల్ ,పిల్లి సాయి , పార్నంది జస్వంత్ ,కాగితాల సాయి కృష్ణ, బొడ్డుపల్లి అశ్వంత్, పుల్ల కొల్ల ప్రశాంత్, ప్రణయ్,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రజల్లో మొదలైన వ్యతిరేకత

- కేసీఆర్ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న మహిళలు
- బీఆర్ఎస్ ద్వారానే పేదలకు న్యాయం
- పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**సుల్తానాబాద్, మే 8 (నినాదం న్యూస్)**
అమలు కానీ హామీలను గుప్పించి ప్రజలను త ప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పా ర్టీ నాలుగు నెలల్లోనే పూర్తిగా వైఫల్యం చెందిం దని పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి కొ ప్పుల ఈశ్వర్ అన్నారు.ఈ మేరకు బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నర హరి ఫంక్షన్ హాల్తో పాటు ఎలిగేడు మండల కేం ద్రంలోని మధుర ఫంక్షన్ హాల్,జూలపల్లి మండ లకేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్లోపెద్దపల్లి మా జీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఈశ్వర్,జడ్పీ చై ర్ పర్సన్ పుట్ట మధు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్ర జలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అరచేతిలో వైకుంఠం చూపించారని మహిళలకు 25వందల రూపాయలు ఇస్తామని కళ్యాణ లక్ష్మీషాదీ ము బారక్ తులం బంగారం అందిస్తామని చెప్పి తు స్సుమనిపించారని,విద్యార్థినిలకు లాప్టాప్ లు స్కూటీలు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు నెలకు 4వేల రూపాయలు అందిస్తామని రైతు రుణ మాఫీ రెండు లక్షల రుణం అందిస్తామంటూ రై తులకు బోనస్ చెల్లిస్తామని అనేక వాగ్దానాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చే పట్టిన కాంగ్రెస్ నాయకులను ప్రజలు వ్యతిరేకి స్తున్నారని కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్,కేసీ ఆర్ కిట్టు ప్రతి ఒక్క పథకా న్ని ఎత్తివేసి పాలన కొనసాగిస్తున్నారని ప్రతిపక్షంగా ఉండి ప్రశ్నిస్తే గుడ్లు పీకుదాం పేగులు మెడలేసుకుంటాం అం టూ మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కి తగిన వి ధంగా ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలన్నారు. ప్ర పంచ దేశాలు మెచ్చుకునే స్థాయికి మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని తీసుకువెళ్లి అనేక సంక్షేమ అ భివృద్ధి పథకాలను అందించారన్నారు పెన్షన్లు 4వేలు ఇస్తామని చెప్పి పెన్షన్ అందించిన దాఖ లాలు లేవని కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న స మయంలో 7500 కోట్ల రూపాయలను అందిం చేందుకు సిద్ధంగా ఉంచితే అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు అధికారం చేపట్టి బినామీ కాంట్రా క్టర్లకు అందించారని ఎద్దేవ చేశారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మెన్, జి ల్లా రైతు సమితి కో ఆర్డినేటర్,ఎంపీపీ లు, మం డల పార్టీ అధ్యక్షు లు ,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ లు,సింగిల్ విండో చైర్మన్లు,వైస్ ఎంపీ పీ లు,మాజీ ఏఎంసి, పిఏసిఎస్ ఛైర్మెన్లు,పట్ట ణాధ్యక్షులు,కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో మహిళలు,బీఆర్ఎ స్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పలువురు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు.

## కాంగ్రెస్‌నే దేశానికి రాష్ట్రానికి అభివృద్ధి

- గడపగడపకు ప్రచారంలో సంపూర్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి
- రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందిస్తాం
- జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజ రెడ్డి, పిఎస్ఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి



**చేవెళ్ల, మే 8 (నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తారని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షురాలు సమతా రెడ్డి, సరితరెడ్డి మిత్రపక్షాల నాయకులు కొజ్జంకి రామస్వామి, మాసన్న గారి మాణిక్యరెడ్డి, బుధవారం మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో, దేశంలో సంక్షేమ, అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని, మహిళలకు అధిక ప్రదన చేస్తూ, అసెంబ్లీ ఎన్నికలు వచ్చిన హామీలలో మొట్టమొదటిది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం 500రూపాయలకు వంటగ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ప్రచారంలో విశేష స్పందన వస్తుందన్నారు. స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఈఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మండల పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక

- మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





**మల్కాజిగిరి, మే 8(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన శ్యామల సాయినాథ్, బ్రహ్మ ప్రసాద్, శ్రీనివాస్, బాల మహేందర్, హరీష్ కుమార్, రాములు గౌడ్, కృష్ణమోహన్, జయమ్మ, రాజలక్ష్మి, రాజేష్ గౌడ్, సుప్రజ, సులోచన, రమాదేవి, బాలమణి, భాగ్య, చంద్రకళ, ప్రమీల, రూపా రాణి, శారద, శైలజ, మాధవి, జ్యోతి,తో పాటు సుమారు 100 మంది మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. మైనంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి ఎన్ వి సతీష్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు జీడీ సంపత్ గౌడ్, సానాది శంకర్, యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్, సంతోష్ రాందాస్, కొండ గౌడ్, నాగేందర్ గౌడ్, సాయి నాథ్ గౌడ్, సయ్యద్ మబ్బు, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపుకోసం కృషి చేయండి

- ఎన్నికలకు మిగిలింది మూడురోజులే
- బిఆర్ఎస్ శ్రేణులు క్రియాశీలకంగా పనిచేయండి
- ప్రాణం ఉన్నంత వరకు బిఆర్ఎస్‌లోనే కొనసాగుతా
- కార్యకర్తల సమావేశంలో కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కోడంగల్ ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆపార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదునెలల్లోనే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని ఎద్దేవా చేశారు. రైతురుణమాఫి, రైతుభీమా, కళ్యాణ లక్ష్మీ,ఇరవై నాలుగు గంటల ఉచిత కరెంటు అందివ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ కేసీఆర్ పాలనను కోరుతున్నారనీ గుర్తుచేశారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పోటీ బిఆర్ ఎస్-బిజెపి ల మధ్యే జరుగుతుందనీ, కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైందని అన్నారు.మరో మూడురోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, గ్రామాల్లో ప్రతి కార్యకర్త ఇంటింటి ప్రచారం కొనసాగిస్తూ, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు.ప్రజలు కాంగ్రెస్ పై అసహనంగా ఉన్నారని, ప్రత్యేకంగా ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని ఈఅంశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళినట్లైతే ప్రజలు తప్పకుండా బిఆర్ ఎస్ కు ఓటువేస్తారని, బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను మాయమాటలతో ప్రలోభాలకు గురిచేస్తూ, తమ పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు.ఎవరూ కూడా పార్టీ మారవద్దనీ, కార్యకర్తలకు ఏచిన్న ఆపద కలిగిన తాను అందుబాటులో ఉంటానని ఎవరూ కూడా అధైర్యపడవద్దనీ,భరోసా ఇచ్చారు.పార్టీ మారుతారని తనపై వస్తున్న అవాస్తవాలను కొట్టిపారేస్తూ, తాను మాత్రం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తాననీ, గొంతులో ప్రాణం ఉన్నంత వరకు బిఆర్ ఎస్ లోనే కొనసాగుతానని తేల్చిచెప్పారు.

### మళ్ళీ కేసీఆర్ సిఎం అవ్వడం ఖాయం

**-బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్ళీ కేసీఆర్ సిఎం అవ్వడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మితిమీరినట్లుగా ప్రవర్తిస్తున్నారన్నారు. కార్యకర్తలు ఎవరూ కూడా ప్రలోభాలకు లొంగకుండా, బిఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, పార్టీ పటిష్టతకు పనిచేసిన కార్యకర్తకు భవిష్యత్ లో తప్పకుండా గుర్తింపు ఉంటుదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గుండుగారి, తిరుపతయ్య, శేరి నారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, యువనాయకులు నరేష్, నెహ్రూ, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

### కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్**



**మల్కాజిగిరి, మే 8(నినాదం న్యూస్):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సంజయ్ నగర్, ఉప్పర్ గూడ ఏరియాలలో బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతూ, కరపత్రాన పంపిణీ చేస్తూ ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆర్ గ్యారంటీ పథకాలలో ఐదు పథకాలు అమలు చేసిందని తెలిపారు. రానున్న కాలంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి, సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సత్య మూర్తి, ఉమేష్ సింగ్, బి కే శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## సినిమా నినాదం

# దేనికైనా నేను రెడీ: జ్యోతిక...

### కమల్ థగ్‌లైఫ్ షెడ్యూల్ అప్డేట్.

నేను జస్ట్ నార్త్ లకే సైన్ చేస్తానని అనుకోవద్దు అని అంటున్నారు నటి జ్యోతిక. కథ బావుంటే ఏ భాషలోనైనా నటించడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. సౌత్ నుంచి కూడా చాలా స్క్రిప్టులు వింటున్నానని అన్నారు. తెలుగు ల్లోనూ నటించాలని ఉందని చెప్పారు. కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న థగ్‌లైఫ్. ఈ షూటింగ్ ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతోంది. నేను జస్ట్ నార్త్ లకే సైన్ చేస్తానని అనుకోవద్దు అని అంటున్నారు నటి జ్యోతిక. కథ బావుంటే ఏ భాషలోనైనా నటించడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. సౌత్ నుంచి కూడా చాలా స్క్రిప్టులు వింటున్నానని అన్నారు. తెలుగు ల్లోనూ నటించాలని ఉందని చెప్పారు.



## ది క్రౌన్ ఆఫ్ బ్లడ్.. బాహుబలి

### వైజాగ్ తీరంలో దేవర పై స్కెచ్..

ట్రిపుల్ ఆర్ ను నార్త్ లో మే 10న విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 2డీ, త్రీడీ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నారు. తారక్, చరణ్ నటించిన ఈ లో ఆలియా, అజయ్ దేవ్‌గణ్, ఒలివియా మోరిస్ కీలక పాత్రల్లో నటించారు.ట్రిపుల్ ఆర్ రీ రిలీజ్ హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. బాహుబలి యానిమేషన్ సీరీస్ బాహుబలి ది క్రౌన్ ఆఫ్ బ్లడ్ తెలుగు ట్రైలర్ తాజాగా విడుదలైంది.ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న దేవర. అక్టోబర్‌లో విడుదల కానుంది. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. వైజాగ్ షెడ్యూల్‌లో సైఫ్ అలీఖాన్ మీద కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌లో తారక్ ఉండరని సమాచారం. ఆ సమయంలో ఆయన వార్2 సాంగ్ షూటింగ్‌లో పార్టిసిపేట్ చేస్తారు.



# ఓర చూపు.. దోర వలపు..!

### కుర్రాళ్ళ గుండెలు కొల్లగొడుతున్న పూజిత

పూజిత పొన్నాడ.. ఈ తెలుగమ్మాయి తన అందంతో ఆకట్టుకుంటూ దూసుకుపోతుంది. హీరోయిన్ గా దర్శకుడు అనే తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది.
ఆతర్వాత రంగస్థలం లో నటించింది.పూజిత పొన్నాడ.. ఈ తెలుగమ్మాయి తన అందంతో ఆకట్టుకుంటూ దూసుకుపోతుంది. హీరోయిన్ గా దర్శకుడు అనే తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆతర్వాత రంగస్థలం లో నటించింది.రంగస్థలం లో కీలకపాత్రలో ఈ చిన్నది కనిపించింది. ఈ పూజితా కు మంచి గుర్తింపు తెచ్చింది. కనిఈ బ్యూటీ ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం అందుకోలేకపోయింది. రంగస్థలం తర్వాత చిన్న చిన్న ల్లో చేసింది. బ్యాక్ టు బ్యాక్ లు చేసిన కూడా ఈ చిన్నదానికి అంతగా గుర్తింపు రాలేదు. తమిళ్ ఇండస్ట్రీలో కూడా నటించింది. ఇక ఇప్పుడు స్పెషల్ సాంగ్ చేయడానికి పూజిత పొన్నాడ రెడీ అయ్యిందని తెలుస్తోంది.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరి హర వీర మల్లు లో పూజిత పొన్నాడ స్పెషల్ సాంగ్ లో నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియాల్సి ఉంది.ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఫోటోలు ప్రతిరోజు చక్కర్లు కొడుతూ ఉంటాయి. తాజాగా గులాబీ చీరలో మెరిసింది ఈ వయ్యారి. ఈ ఫోటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఇంత అందమైన భామకు ఆఫర్స్ ఎందుకురావడం లేదు అంటూ నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741